

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 413 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 7 మే 2025 | వెల : 4/-



## అందుకే కశ్మీరీ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు

- ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో ఎందుకు అదనపు భద్రతను పెంచలేదు
- దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటన రద్దు
- పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు
- కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



## నేడు కేంద్ర కేబినేట్ కీలక సమావేశం

- ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు
- ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే.
- ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తి

## సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయింది



- తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు
- కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- భవిష్యత్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భయపడుతున్నారు
- కేంద్రమంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్

రాజన్న సిరిసిల్ల

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. ప్రభుత్వం చివరి దాక ఉంటుందా అని ప్రజల్లో చర్చ మొదలైందని బండి సంజయ్ కుమార్ చెప్పారు. భవిష్యత్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు - మిగతా3లో

## హైదరాబాద్‌లో 439 ఎకరాల్లో

# కొత్త ఐటీ పార్క్

- ఏ ప్రాంతంలో వస్తుందో తెలుసా?
- గోపన్‌పల్లిలోని 439.15 ఎకరాల భూములపై ప్రభుత్వానికి సమాచారం
- ప్రతిపాదిత ఐటీపార్క్‌కు గోపన్‌పల్లి-తెల్లాపూర్ అవుటర్ రింగ్ రోడ్డు, గోపన్‌పల్లి విప్రో సంస్థ, తెల్లాపూర్‌లు సమాన దూరంలో ఉన్నాయి
- అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ప్రారంభమవుతుంది
- ఈ రెండు కారణాలతో ఈ భూములు తెరపైకి వచ్చాయి



హైదరాబాద్

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో కొత్తగా ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు రెండు కిలోమీటర్ల దూరంలో అమెరికన్? కాన్సులేట్‌కు సమీపంలో నిర్మించాలని ఉన్నతాధికారులు కొద్దినెలల క్రితం నిర్ణయించారు. గోపన్‌పల్లి తండా పరిసరాల్లోని సర్కారీ, ప్రైవేటు, నిషేధిత జాబితాల్లోని భూముల వివరాలను పంపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో శేరిలింగంపల్లి మండల తహసీల్దారును ఆదేశించగా ఆయన ఆ వివరాలను మార్చి నెలలో సమర్పించారు. హైదరాబాద్ గోపన్‌పల్లిలోని సర్వే నంబర్లు 127 నుంచి 173 వరకు ఉన్న భూములు, 263 నుంచి 286 వరకు ఉన్న 439.15 ఎకరాల భూముల - మిగతా3లో


## యుద్ధానికి సిద్ధమా?

- భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్
- యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి
- అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి
- ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది.

2



## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



- రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం
- దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు.
- ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం

# రైట్.. రైట్

- తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా..
- ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం
- సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నాం
- సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో సమ్మె చేయక తప్పదు
- ఆర్టీసీ కార్మికులంతా సమన్వయంగా ఉండాలి
- మరోసారి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలి



హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించారు. ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చలతో వారు సంతృప్తి చెందారు. సమ్మె యోచన విరమించుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇతర ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై సమరమేనని ప్రకటించడంతో వారితో చర్చలు జరిపేందుకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఓ కమిటీని నిమించారు.ఆర్టీసీ ఉద్యోగులు ఏడో తేదీ నుంచి అంటే బుధవారం నుచి సమ్మెకు వెళ్లాలన అనుకున్నారు. తేదీ దగ్గర పడటంతో ప్రభుత్వం వారి డిమాండ్లకు ఏ మాత్రం సానుకూలంగా వ్యవహరించకపోగా కఠినంగా వ్యవహరించింది. తెలంగాణ ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. మే7వ తేదీ, బుధవారం ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఈ మేరకు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ.. తమ సమ్మెను వాయిదా వేసుకుంది. సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో సమ్మె చేయక తప్పదని హెచ్చరించింది. సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని, ఆర్టీసీ కార్మికులంతా సమన్వయంగా - మిగతా3లో

## సోలార్ విద్యుత్ మాకు కుదించకండి



- కేంద్రమంత్రి ప్రహ్లద్ జోషితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సోలార్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలి
- గతంలో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి



## పాత బంకర్లను పునురుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

- పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు
- అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది
- కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది.

# యుద్ధానికి సిద్ధమా?

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైతే గెలుపు ఓటములు అనేవి తర్వాత సంగతి.. ముందుగా యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి. అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి. మరి భారత్, పాకిస్థాన్ దేశాలకు అంత భారీగా నిధులు ఉన్నాయా? అదీకాక యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది. అలాగే భారీగా ఆయుధ సంపత్తి సైతం కలిగి ఉండి తీరాలన్నది సుస్పష్టం. అంతేకాదు.. ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది. అది కూడా అంత ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే.



**యుద్ధం ప్రారంభమే కాకూడదు..**

ఇక యుద్ధం అనేది ప్రారంభమే కాకూడదు. ఓ వేళ ప్రారంభమైతే.. దానిని ఆపే శక్తి ఆ యుద్ధాన్ని ప్రారంభించిన ఆ దేశాల చేతుల్లో ఉండదన్న విషయం కూడా విధితమే. అందుకు గత చరిత్రలోనే కాదు.. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని పరిశీలిస్తే పరిస్థితులు ఇట్టే బోధపడతాయి. దాదాపు 1990లో ఓ సంస్థ సర్వే ప్రకారం పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చవుతుందని ఓ అంచనా. దాదాపు 4 దశాబ్దాల క్రితం జరిగిన తర్వాత ఈ సర్వేను పరిశీలిస్తే.. ప్రస్తుతం ఇదే సమయంలో పాక్ తో యుద్ధానికి దిగితే భారత్ కు అయ్యే ఖర్చు విలువ దాదాపు కొన్ని వందల రెట్లు పెరిగే అవకాశముంది. నాడు యుద్ధ ఖర్చు వేల కోట్లలో ఉంటే.. నేడు అది లక్షల కోట్లలోకి ఎగబాకిందన్నది సుస్పష్టం. అలాగే పాకిస్థాన్ కు సైతం దాదాపుగా ఇదే రీతిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కానుంది.

**ఆ రంగానికే భారీగా నిధులు..**

అలాగే ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణ రంగానికి భారీగా కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. గతేడాది అంటే.. 2024-25 మధ్య రక్షణ రంగానికి రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించింది. ఒకవేళ యుద్ధం జరిగితే మాత్రం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుదన్నది ఎవరు కాదనలేని సత్యం. ఇక భారత్ లో విదేశీ మారక నిల్వలు సైతం రూ.681.15 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఇవి కూడా యుద్ధ అగ్ని గుండంలో సమిధి కాక తప్పదనే వాదన కూడా వినిపిస్తోంది.

**ఒక వేళ యుద్ధం జరిగితే మాత్రం..**

ఈ యుద్ధం కారణంగా రెండు దేశాల్లోని దాదాపు అన్ని రంగాలపై పన్నులు విధించే అవకాశముంది. ఇది సామాన్యుడిపై సైతం భారం పడే అవకాశముంది. ఇది ప్రపంచ మార్కెట్ లో భారత్ తయారు చేసే ఉత్పత్తులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ లో జీఎస్టీ పేరిట ప్రతి దానిపై పన్ను పోటు తప్పడం లేదు. ఇక యుద్ధం జరిగితే మాత్రం పన్ను పోటు అలా ఇలా కాదు.. ఓ రేంజ్ లో ఉంటేందనే వాదన ఉంది. అలాగే సబ్సిడీ మీద ప్రభుత్వం పలు పథకాలను అందిస్తోంది. వీటికి సైతం దాదాపుగా కోత పడే అవకాశముంది. అలాగే రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధుతోపాటు ప్రపంచ బ్యాంకుల ముందు ఈ దేశాలు మోకరిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.

**వార్ ట్యాక్స్ అంటే..**

యుద్ధం అంటేనే విపత్కర పరిస్థితుల్లో చోటు చేసుకుంటుంది. సాధారణ సమయంలో ప్రజలపై పన్నులను ప్రభుత్వం విధిస్తోంది. కానీ యుద్ధం జరిగితే మరిన్ని నిధులు ప్రభుత్వానికి అత్యవసరమవుతాయి. అలాంటి వేళ.. వార్ ట్యాక్స్‌ను ప్రభుత్వం విధిస్తుంది. అది కూడా ఎందుకంటే.. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. సైనికులు కోసం.. యుద్ధ సామాగ్రి కోసం, వారికి ఆహారం అందించడం కోసం, సైనికులను తరలించేందుకు తదితర అంశాలు చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. అందుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వార్ ట్యాక్స్ విధించే అవకాశముంది.

**ఇప్పటికే పరిస్థితి దారుణం..**

ఇప్పటికే భారత్, పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరుదేశాలూ పలు ఆంక్షలు విధించుకున్నాయి. అందులో భాగంగా ఇరు దేశాలు తమ గగనతలంలో ప్రత్యర్థి దేశాల విమాన రాకపోకలపై నిషేధం విధించుకున్నాయి. ఈ కారణంగా భారత్ నుంచి యూరప్, బ్రిటన్, ఉత్తర అమెరికా దేశాలకు వెళ్లే విమానాలు.. పాక్ గగన తలం నుంచి కాకుండా.. మరో మార్గం ద్వారా పయనిస్తున్నాయి. ఈ విధంగా నిషేధం విధించిన కొద్ది రోజులకే ఇరు దేశాల విమానయాన సంస్థలకు బిలియన్ల డాలర్ల మేర నష్టం వాటిల్లిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయా విమానాల దూరాభారం పెరగడం, అధిక సమయం ప్రయాణించడంతో పాటు విమానయాన సంస్థలకు అదనపు సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఏడాదికి రూ. 6 వందల మిలియన్ల మేర ఖర్చవుతోందని అంచనా వేస్తున్నారు.

**ఒక్కటి కాదు.. అన్ని రంగాలకు దెబ్బే..**

మరోవైపు గతంలో పాక్ తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. ఈ సింధు జలాలతోపాటు దాని ఉపనదుల నీటిని సైతం పాక్ లో పంటల సాగుకు వినియోగిస్తారు. ఈ నీరు ఆ దేశానికి వెళ్లక పోవడంతో.. ఆ దేశంలో పంట భూములు ఏడారిగా మారే అవకాశముంది. యుద్దం జరిగితే.. అది కాశ్మీర్ పర్యటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాశ్మీర్ పర్యాటకంపై వేలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అవి సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడనుంది. దీంతో రాష్ట్రంలో ఆదాయం భారీగా తగ్గనుంది. ఏదీ ఏమైనా యుద్ధం జరిగితే మాత్రం.. ఆ ప్రభావం ప్రజలపై పన్నుల రూపంలో నడ్డి విరచనున్నాయన్నది ఎవరి కాదనలేని సత్యం. ఎందుకంటే.. యద్దంలో గెలిచినా.. ఓడినా ఆ ప్రభావం ఆ దేశ ప్రజలపై ఏదో రూపంలో ప్రభావం చూపనున్నదన్నది సుస్పష్టం.

# నేడు కేంద్ర కేబినేట్ కీలక సమావేశం

ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితులు భగ్గుమంటున్నాయి. ప్రతిదాడి కోసం భారత్ పక్కాగా ప్రణాళికలు రెడీ చేస్తుంది. ఈ తరుణంలో మే 7న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు. ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే. అనంతరం జరగనున్న ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తిని కలిగిస్తుంది. ఉగ్రదాడి జరిగిన సమయం నుంచి దేశంలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పాక్ విషయంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ప్రపంచదేశాలు అన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి. దేశ భద్రతపై ప్రధాని మోదీ గత కొన్ని రోజులుగా వరుస భేటీలు నిర్వహిస్తుండటంతో పాక్‌లో అలజడి రేగుతుంది. ఇలాంటి సమయంలో మరోసారి కేబినేట్ సమావేశం జరగనుంది. దాయాది దేశానికి ఎలా బుద్ధి చెప్పాలి వంటి అంశాల గురించి చర్చించనున్నారు. భారత్‌పై పాక్ వైమానిక దాడులకు దిగితే ఎలా వ్యవహరించాలి..? ప్రజలు ఆందోళనకు గురికాకుండా ఎలాంటి సూచనలు చేయాలి..? దేశంలో అత్యవసరమైన కీలకమైన కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి..? ఏదైనా ప్రమాధం జరిగితే హుటాహుటిన ప్రజల్ని తరలించే మార్గాలు ఏంటి..? వంటి అంశాలు చర్చకు



రానున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అజిత్ ధోవల్‌తో పాటు హోంమంత్రి అమిత్‌షాలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినేట్ కమిటీ (సీసీఎస్) పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా సింధూజలాల ఒప్పందంపై ఆంక్షలు. దౌత్య సంబంధాల తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత, పాక్ జాతీయుల వీసా రద్దు, గగనతలాన్ని మూసివేయడం వంటి నిర్ణయాలను భారత్ తీసుకుంది.

# పాత బంకర్లను పునురుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఢిల్లీ ముంబై సహా దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కు భారత్ సిద్ధమవుతుండగా, ఇదే సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది. కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది. ఇప్పుడు మరోసారి వాటిని పునరుద్ధరిస్తూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది.

**బంకర్లలో షెల్టర్**


జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల వద్ద బలగాలు మరింత అప్రమత్తత పాటిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి అంటూ వస్తే సరిహద్దులకు సమీపంలోనే జనవాసాలను ఖాళీ చేయించి వారిని కొత్తగా నిర్మించిన అండర్‌గ్రౌండ్ బంకర్లకు తరలించనున్నారు. సున్నిత ప్రాంతాలైన ఉరి నుంచి నౌషెరా సెక్టార్ వరకూ ప్రజలను ఆ బంకర్లకు తరలిస్తారు. ఎల్‌ఐసీ, అంతర్జాతీయ సరహద్దులకు సమీపంలోని ఈ బంకర్లలో నీటి సరఫరా, కనీస అవసరాలను అందుబాటులో ఉంచనున్నారు. యుద్ధం అంటూ మొదలైతే ఆ ప్రభావం మొదటగా ఎల్‌ఓసీ వెంబడి ప్రజలపై పడే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలను ఆర్మీ చేపడుతోంది.



**ఎయిర్ రైడ్ సైరన్ టెస్ట్**

కాగా, శ్రీనగర్‌లో దాల్‌లేక్ సమీపంలో ఎయిర్ రైడ్ సైరెన్ మాక్ డ్రిల్స్‌ను మంగళవారంనాడు నిర్వహించారు. హైఅలర్ట్ పరిస్థితుల్లో స్థానిక అధికారులు, భద్రతా అధికారులను అప్రమత్తం చేయడానికి లౌడ్ సైరన్ డ్రిల్స్ జరిపారు. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి జిల్లాలో భద్రతను మరింత ఎక్కువ చేశారు. కీలకమైన మార్గాల్లో వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం "నియమించిన" ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.

## అందుకే కశ్మీరీ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు



**రాంచీ:** కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నట్లు కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, దానికి ప్రభుత్వానిది బాధ్యత కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వైఫలం జరిగినట్లు ప్రభుత్వం అంగీకరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ బాధ్యత తీసుకోలేమా అని ఆయన అడిగారు. ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అదనపు భద్రతను పెంచలేదని ఖర్గే ప్రశ్నించారు. కానీ పెహల్గామ్ ఘటన నేపథ్యంలో ప్రభుత్వానికి అండగా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. పార్టీ కన్నా ముందు దేశం నిలుస్తుందన్నారు. రాజకీయ విభజనల కన్నా.. జాతి ఐక్యత కీలకమని అంగీకరించారు.

## సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా?

**కోల్‌కతా:** ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా? అంటే అవుననే అంటున్నారు ఒడిశా బీజేపీ నేతలు పశ్చిమ బెంగాల్ దిఘూలో జగన్నాథుడి పాలరాతి విగ్రహం ప్రతిష్ఠాపన జరిగింది. ఈ ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి మమతా వేప మొద్దులు దొంగిలించదని ఒడిశా బీజేపీ నేతలు మమతా బెనర్జీపై ఆరోపణలు చేశారు. అయితే, ఆ ఆరోపణల్ని దీదీ ఖండించారు. బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఇంట్లోనే నాలుగు వేప చెట్లు ఉన్నాయి. దొంగిలించాల్సిన పనిలేదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో జగన్నాథ స్వామిని పూజించడం నేరమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ, ఒడిశా బీజేపీ పాలనలో పశ్చిమ బెంగాల్ వలసకూలీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.



## వరల్డ్ బెస్ట్ ఇండియన్ మద్యం బ్రాండ్.. ఫుల్లు రూ. 2వేలే!

భారతీయులు స్వభావ సిద్ధంగా బలమైన, గాఢమైన రుచులను రంగులను ఇష్టపడతారు అందుకేనేమో మన దేశంలో మద్యం వినియోగంలో విస్కీ, బ్రాండీ, రమ్, బీర్ లకే ఎక్కువ డిమాండ్. అయితే విస్కీ, బ్రాందీ, రమ్‌లకు బ్రిటిష్ పాలన నాటి నుంచే ఆదరణ బాగా ఉంది. ముఖ్యంగా విస్కీ,ఎప్పటి నుంచో మద్యం ప్రియులకు ప్రధాన ఎంపికగా నిలిచింది. రమ్ బ్రాందీ విస్కీలు అందరికీ అందుబాటు ధరలలో సులభంగా లభించే మద్యం రకాలుగా మారాయి.వోడ్కా కూడా ఇటీవలి కాలంలో పుంజుకుంటుండగా. వీటన్నింటి తర్వాత స్థానం వైన్‌కు దక్కింది. అయితే మన దేశంలోని మద్యపాన ప్రియుల్లో అనేకమంది దాదాపుగా మర్చిపోయిన ఒక మద్యం వెరైటీ ఒకటి ఉంది అది జిన్. లైట్ కలర్‌లో, సున్నితమైన రుచులతో ఉండటంతో, భారతీయ అభి'రుచుల'ను అది అంతగా సంతృప్తి పరచలేకపోయింది. అంతేకాకుండా జిన్ గురించి ప్రచారం కూడా తక్కువే. అందుకే చాలా మందిలో జిన్ ను ఎలా తాగాలో, ఏ కాక్‌టెయిల్స్‌లో ఉపయోగించాలో అవగాహన లేకపోయింది. దాంతో పెద్దగా ఎవరూ పట్టించుకోని రకంగా జిన్ మిగిలిపోయింది. అయితే ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న గ్లోబల్ కాక్‌టెయిల్ కల్చర్ జిన్ వినియోగానికి ఊపునిస్తోంది. తరచుగా కాక్‌టెయిల్స్‌లో కలుపుకుని జిన్‌ను సేవించడం ఓ ప్రత్యేకమైన వెస్ట్రన్ డ్రింకింగ్ కల్చర్. ఇలాంటి శైలి ఇప్పుడ మను నగరాల్లో మాత్రమే క్రమంగా అభివృద్ధి చెందుతోంది. గ్రేటర్ దాన్, హాపుసా వంటి భారతీయ క్రాఫ్ట్ జిన్‌ల ఆవిర్భావంతో, నగరాల్లో యువత, ప్రయోగాలకు వెరవని ఆల్కహాల్ ప్రియుల వల్ల జిన్ కు ఆదరణ పెరుగుతోంది.

# రైట్.. రైట్



-మొదటిపేజీ తరువాయి

ఉండాలని, మరోసారి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలనిర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు.

ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోని సమ్మెకు వెళ్తే సంస్థ మనుగడుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. అదే సమయంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు లేఖ రాసింది. ఆర్టీసీఉద్యోగుల సంక్షేమం విషయంలో ఏ మాత్రం రాజీపడబోదని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యంలేఖను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్థిక పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికులను ఆలోచింపచేశాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్థికపరమైన డిమాండ్లు నెరవేర్చే అవకాశం లేదని క్లారిటీ రావడంతో వారు సమ్మె ప్రతిపాదన విరమించుకున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు ఇతర ఉద్యోగులు కూడా పోరు బాట పట్టాలని డిసైడయ్యారు. దీంతో వారితో చర్చల కోసం ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్ లు ఈ కమిటీలో ఉంటారు. వీరు ఉద్యోగ సంఘం నేతలతో చర్చలు జరుపుతారు. వారి డిమాండ్లు ఏమిటో తెలుసుకుని ప్రభుత్వం ముందు ఉంచుతారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు వెళ్తామంటున్న ఉద్యోగా సంఘాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నేతలు ఇక సమరమే అంటున్నారని.. ఇదేదో మనోళ్లేనా, ఇంకెవరైనా అన్నారా అని అనుకున్నానని అన్నారు. హైదరాబాద్‌లో ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ఉద్యోగ సంఘాల నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై సమరం చేస్తామని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారని.. . ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులు మూడున్నర లక్షల మంది.. మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా అని ప్రశ్నించారు. జీతాలు రానప్పుడు కనీసం నోరు విప్పారా?.. ఇప్పుడు జీతాలు రావడం లేదని ఉద్యోగులు అడగకుండానే వేశాం కదా అని ప్రశ్నించారు. గతంలో బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉండేందుకు రిటైర్‌మెంట్ ఏజ్ పెంచారు.. మీరు దాచుకున్న సొమ్ము, బెనిఫిట్స్ రూ.9 వేల కోట్లు పెండింగ్ పెట్టారు.. ప్రజలు కష్టాల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలు సమరం అంటున్నాయి.. మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలు ఇచ్చారు.. సమస్య ఉంటే చర్చకు రండి, చర్చిద్దాం.. ప్రజల మీద యుద్ధం చేసిన వాళ్లు ఎవరూ బాగుపడలేదు.. ప్రజల మీద యుద్ధం చేస్తారా?.. రాజకీయ నాయకుల చేతిలో పావులుగా మారకండి, ప్రజల గుండెల్లో చురకత్తులు పొడవకండి అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# ఓవైపు గర్జిస్తున్న మేఘం.. మరోవైపు కంపిస్తున్న భూమి



**హైదరాబాద్ :** తెలంగాణలో రోజున ఆందోళనకర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మేఘుడు గర్జిస్తుండగా.. మరోవైపు భూమి కంపిస్తూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మధ్యాహ్నం వరకు భానుడు నిప్పుల వర్షం కురించగా.. సాయంత్రం సమయంలో ఇక ఇప్పుడు నా వంతు అన్నట్టుగా ఈదురుగాలులను వెంటేసుకుని వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. ఉరుములు మెరుపులతో వరుణుడికి మేఘుడు గట్టిగానే ఎలివేషన్ ఇచ్చాడు. అంతేనా.. భానుడు నిప్పుల వర్షం కురిస్తుంటే.. నేను కేవలం వాన కురిపిస్తే ఎలా అనుకున్నాడో ఏమో.. వడగండ్ల వానతో విరుచుకుపడ్డాడు వరుణుడు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో భూప్రకంపనలు జనాలను మరింత భయాందోళనలకు గురి చేశాడు. భూప్రకంపనలతో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారుహైదరాబాద్ నగరంతో పాటు కరీంనగర్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా కరీంనగర్ నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 3 గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో మొదలైన వర్షం.. మెల్లగా ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లుగా మారి బీభత్సం సృష్టించింది. గంటల తరబడి వర్షం కురుస్తూనే ఉండటంతో.. జనాలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వర్షానికి తోడు బలమైన ఈదురుగాలులు వీయటంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అక్కడక్కడ పిడుగులు కూడా పడినట్టు సమాచారం. అటు వర్షం తగ్గక.. ఇటు కరెంట్ లేక.. జనాలు ఇక్కట్లు పడ్డారు. కుమురం భీం జిల్లా కేంద్రంలోనూ భారీ వర్షం కురిసింది. ఇక.. హైదరాబాద్‌లో వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. మధ్యాహ్నం భగభగమండిన ఎండ ఒక్కసారిగా చల్లబడి, ఆకాశం నల్లగా కమ్ముకుంది. ఆ తర్వాత మిన్ను విరిగి మీద పడ్డట్టుగా భీకరమైన ఉరుములు, మెరుపులతో వర్షం మొదలైంది. సికింద్రాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, పంజాగుట్ట, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుండపోత వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సరిగ్గా ఆఫీసుల నుంచి ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావటంతో.. తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షంతో ఉక్కిరిబిక్కిరి కాగా.. ఇదే నగరంలో మరికొన్ని ప్రాంతాల్లో చినుకు కూడా రాలకపోవటం గమనార్హం. హైదరాబాద్‌లో ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ జరుగుతుండగా.. ఆ మ్యాచ్‌కు వర్షం ఎలాంటి ఆటంకం కలిగించకపోవటం ఆశ్చర్యకరం. ఆ ప్రాంతంలో చినుకు కూడా పడకపోవటం విచిత్రమే. కాసేపటికి మళ్లీ అక్కడ కూడా వర్షం అందుకుందనుకోండి. అయితే.. వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురుస్తుండగా.. ఉత్తర తెలంగాణలో మరో భయం వెంటాడింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంచిర్యాల జిల్లాలతో పాటు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం మండలాల్లో దాదాపు 10 సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.8గా నమోదైనట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. స్థానికులు చెబుతున్న దాని ప్రకారం రెండుసార్లు భూమి కంపించిన అనుభూతి కలిగింది. వర్షం చల్లదనాన్నిస్తే, భూమి కంపించడంతో ప్రజల్లో భయం నెలకొంది. ఈ రెండు అనూహ్య పరిణామాలతో సోమవారం రాత్రి హైదరాబాద్, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో విచిత్రమైన వాతావరణం నెలకొంది.

# సినిమాలను వదలని ట్రంప్

**న్యూయార్క్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. విదేశాల్లో చిత్రీకరణ జరిగి అమెరికాలో విడుదలయ్యే సినిమాలపై 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయం హాలీవుడ్ చిత్ర పరిశ్రమను పునరుద్ధరించడంతోపాటు, అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతను కాపాడే లక్ష్యంతో తీసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే, ఈ నిర్ణయం అమలు సాధ్యాసాధ్యాలు, హాలీవుడ్‌పై దీని ప్రభావం గురించి చర్చలు ఊపందుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో "అమెరికన్ సినిమా పరిశ్రమ చాలా వేగంగా క్షీణిస్తోంది. ఇతర దేశాలు ఆకర్షణీయమైన పన్ను మినహాయింపులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో అమెరికన్ స్టూడియోలను, నిర్మాతలను తమ దేశాలకు ఆకర్షిస్తున్నాయి. ఇది జాతీయ భద్రతకు ముప్పు" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విదేశాల్లో చిత్రీకరణ జరిగిన సినిమాలపై 100 శాతం సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (జూఖీ మరియు వాణిజ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

ట్రంప్ లక్ష్యం స్పష్టం: అమెరికా గడ్డపై సినిమా చిత్రీకరణను ప్రోత్సహించడం, హాలీవుడ్‌ను మళ్లీ బలోపేతం చేయడం. ఆయన జనవరిలో మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వోయిట్‌లను హాలీవుడ్‌కు "స్పెషల్ అంబాసిడర్స్"గా నియమించి, పరిశ్రమను పునరుద్ధరించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారుకొన్నేళ్లుగా కెనడా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హంగేరీ వంటి దేశాలు ఆకర్షణీయమైన పన్ను రాయితీలు, ఆర్థిక సహాయంతో అమెరికన్ చిత్ర నిర్మాణ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, "అవతార్", "మిషన్ ఇంపాసిబుల్", "జేమ్స్ బాండ్" వంటి హాలీవుడ్ ఫ్రాంచైజీలు విదేశాల్లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ దేశాలు తక్కువ శ్రమ ఖర్చులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో నిర్మాణ బడ్జెట్‌ను తగ్గించే అవకాశం కల్పిస్తున్నాయి. లాస్ ఏంజిల్స్‌లో సినిమా నిర్మాణం గత దశాబ్దంలో సుమారు 40% తగ్గిందని ఫిల్మ్ఎల్ఏ నివేదిక తెలిపింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ భారీ పన్ను రాయితీల పథకాన్ని ప్రతిపాదించారు. అయినప్పటికీ, విదేశీ ప్రోత్సాహకాల ప్రభావం హాలీవుడ్‌ను విదేశాలకు ఆకర్షిస్తూనే ఉందిసినిమాలు భౌతిక వస్తువు లాగా కాకుండా, మేధో సంపత్తిగా గుర్తించబడే సేవలపై సుంకాలు విధించడం సాంకేతికంగా సంక్లిష్టమైన అంశం. ప్రస్తుతం సేవలపై సుంకాలు విధించే నియమం లేదు, మరియు 2026 వరకు డిజిటల్ వస్తువులపై వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిషేధం ఉంది. అంతేకాక, చాలా హాలీవుడ్ చిత్రాలు అమెరికాలో కొంత భాగం, విదేశాల్లో కొంత భాగం చిత్రీకరణ జరుపుకుంటాయి. ఈ పరిస్థితిలో ఏ సినిమాపై సుంకం విధించాలి, ఎలా అమలు చేయాలి అనే విషయంలో స్పష్టత లేదుఅంతేకాక, ఈ సుంకాలు విధించడం వల్ల ఇతర దేశాలు ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉంది. ఉదాహరణకు, చైనా ఇప్పటికే హాలీవుడ్ చిత్రాల విడుదలపై పరిమితులు విధించింది. ఇతర దేశాలు కూడా అమెరికన్ చిత్రాలపై సుంకాలు విధిస్తే, అంతర్జాతీయ బాక్సాఫీస్ ఆదాయం తగ్గే ప్రమాదం ఉంది, ఇది హాలీవుడ్ స్టూడియోలకు పెద్ద దెబ్బ.ట్రంప్ నిర్ణయం హాలీవుడ్‌ను బలోపేతం చేయడానికి బదులు, నష్టం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డిస్నీ, పారామౌంట్, వార్నర్ బ్రోస్ వంటి స్టూడియోలు కరోనా మహమ్మారి, 2023 హాలీవుడ్ సమ్మెల దెబ్బ నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అంతర్జాతీయ చిత్రీకరణ స్థలాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన నిర్మాణాన్ని అందిస్తాయి, ఇది స్టూడియోలకు ఆర్థికంగా లాభదాయకం. ఉదాహరణకు, "అవతార్: ఫైర్ అండ్ యాష్" న్యూజిలాండ్‌లో, "అవెంజర్స్: డూమ్స్‌డే" లండన్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ చిత్రాలపై సుంకాలు విధిస్తే, నిర్మాణ ఖర్చులు పెరిగి, టికెట్ ధరలు పెరిగే అవకాశం ఉంది, ఇది ప్రేక్షకులపై భారం పడుతుంది.

ట్రంప్ విదేశీ చిత్రాలను "ప్రచారం"గా, "జాతీయ భద్రతకు ముప్పు"గా పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ చిత్రాలు సాంస్కృతిక ప్రభావాన్ని చూపుతాయని, అమెరికన్ విలువలను బలహీనపరుస్తాయని ఆయన వాదిస్తున్నారు. అయితే, అమెరికన్ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయని, హాలీవుడ్ ప్రపంచ మార్కెట్‌లో ఆధిపత్యం వహిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. 2024లో హాలీవుడ్ స్టూడియోలు ప్రపంచవ్యాప్తంగా వి30 బిలియన్ల ఆదాయాన్ని ఆర్జించాయి. సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన విలియం రీన్ష్, ఈ వాదనను "అసమంజసం"గా అభివర్ణించారు. సినిమాలను జాతీయ భద్రతతో ముడిపెట్టడం న్యాయపరంగా సమర్థించడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.

## సోలార్ విద్యుత్ మాకు కుదించకండి..



**ఢిల్లీ :** పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణతో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో కేంద్రమంత్రితో ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. ఈ బేటీలో ప్రధానంగా సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను భట్టి విక్రమార్క కేంద్రమంత్రికి వివరించారు. అందుకే సోలార్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలని, గతంలో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఇరువురి సమావేశం అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 'సోలార్ పవర్ విషయంలో కేంద్రం నూతన పాలసీ తీసుకువచ్చాక తెలంగాణ ప్రత్యేక దృష్టి సారించింది. 4 వేల మెగావాట్లతో సోలార్ పవర్‌లో భాగంగా రైతులకు పెద్ద ఎత్తున సోలార్ పంపులు పెట్టించాలని రాష్ట్రం నిర్ణయించింది. అయితే, కేంద్రం.. ముందస్తుగా తెలంగాణతో కుదర్చుకున్న 4వేల మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను వెయ్యి మెగావాట్ల కుదించినట్లు సమాచారం అందింది. సోలార్ విద్యుత్‌ను కుదించొద్దని..గతంలో కుదర్చుకున్న ఒప్పందం ప్రకారం తెలంగాణకు సోలార్ విద్యుత్ కేటాయింపులు జరిగేలా చూడాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయింది

-మొదటిపేజీ తరువాయి

భయపడుతున్నారని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయిందని విమర్శించారు. చెప్పులు ఎత్తుకుపోవడం కాంగ్రెస్ కల్చర్ అని షాకింగ్ కామెంట్స్ చేశారు. సీఎం మాట్లాడాల్సిన మాటలేనా ఇవి అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేతులు ఎత్తేస్తావా అని నిలదీశారు. కేసీఆర్ అప్పులు చేసిండని ఎన్నికల్లో చెప్పలేదా.. అప్పులు ఉన్నాయని తెలిసి హామీలు ఎందుకు ఇచ్చావని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ప్రజలతో కలిసి వారిని నిలదీస్తామని బండి సంజయ్ కుమార్ వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అర్హుడు కాదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. తక్షణమే ఆర్టీసీ కార్మికులకు, తెలంగాణ సమాజానికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదా నైతిక బాధ్యత వహించి ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ ఇవ్వాలని కోరారు. ఏబీఎన్‌తో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొట్టడానికి పదేళ్లు పడితే రేవంత్ ప్రభుత్వానికి కేవలం పదినెలలు మాత్రమే పట్టిందని ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శలు చేశారు. నిజాం నవాబు కాలం నుంచి తెలంగాణ గొప్ప రాష్ట్రమని అన్నారు. పరిపాలించే సత్తా లేక కో ఆర్డినేషన్ సరిగా లేక ఇష్టం వచ్చినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడితే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. తెలంగాణ తొలి ఆర్థిక శాఖ మంత్రిగా తాను చెబుతున్నానని... ముమ్మాటికీ తెలంగాణ ధనిక రాష్ట్రమేనని ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డికి చేతకాక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో 439 ఎకరాల్లో కొత్త ఐటీ పార్క్

-మొదటిపేజీ తరువాయి

సరిహద్దులు, చిత్రాలు, సంబంధిత సమాచారం అందులో పొందుపరిచారు.

**ఆ రెండు కారణాలతో**

ప్రతిపాదిత ఐటీపార్క్‌కు గోపన్‌పల్లి-తెల్లాపూర్ అవుటర్ రింగ్ రోడ్డు, గోపన్‌పల్లి విప్రో సంస్థ, తెల్లాపూర్‌లు సమాన దూరంలో ఉన్నాయి. గోపన్‌పల్లి పైవంతెనకు సుమారు కిలోమీటర్ దూరంలో సంబంధిత భూములున్నాయి. 20 ఏళ్ల క్రితమే గోపన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల వివరాలు సేకరించారు. గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా, వట్టినాగులపల్లి పరిసరాల్లో ఐటీ సంస్థల కార్యకలాపాలు వపరీతంగా పెరిగాయి. అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ప్రారంభమవుతుంది. ఈ రెండు కారణాలతో ఈ భూములు తెరపైకి వచ్చాయి. గచ్చిబౌలి, గోపన్‌పల్లి ప్రాంతాల్లో రెండు ఐటీపార్కులు ఏర్పాటు చేస్తే ఐటీ, ఐటీయేతర సంస్థల కార్యకలాపాలు భారీగా పెరగనున్నాయన్న అంచనాతో ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించారు.

**భారీగా ఐటీ సంస్థలు వచ్చే అవకాశం**

గచ్చిబౌలి, నానక్‌రామ్గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, వట్టినాగులపల్లి, కోకాపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఐటీ సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు గత మూడేళ్లుగా అనూహ్యంగా పెరిగాయి. గోపన్‌పల్లిలో ఏర్పాటు చేసే పార్క్‌లో భారీగా ఐటీ సంస్థలు వచ్చే అవకాశముంది. రెవెన్యూ అధికారులు 439.15 ఎకరాల్లో మరోసారి సర్వేచేసి హద్దులు నిర్ణయిస్తే ఐటీ పార్క్ నోటిఫికేషన్, ఇతర పనులు మొదలుకానున్నాయి. ఈ నోటిఫికేషన్ పాతదని హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ప్రభుత్వానికి పంపే క్రమంలోనే, ఈ ఐటీ పార్కుకు ప్రతిపాదిత భూములను కలెక్టర్ కార్యాలయానికి కూడా సమర్పించామని తహసీల్దార్ కె.వెంకారెడ్డి వివరించారు.

## మారిన ఆరు కులాల పేర్లు..


**హైదరాబాద్ :** తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్‌కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది. కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు. ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది. పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్టి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిట్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్ఠి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్‌కు ప్రతిపాదన రాగా.. త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు. కులం పేరు- కొత్త పేరుదొమ్మర కులస్తులు గాంద వంశీయగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్ఠి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సంపాదకీయం

# యుద్ధాల నుండి అభివృద్ధికి

వియత్నాం పేరు వినగానే, ఒక గొప్ప పోరాట చరిత్ర మన కళ్ల ముందు మెదులుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు చూసిన, ఎంతో సహనాన్ని, త్యాగాన్ని నిలబెట్టుకున్న దేశం వియత్నాం. ఇటీవలే హోచిమిన్ సిటీలో జరిగిన వియత్నాం పునరేకీకరణ యాభయ్యవ వార్షికోత్సవ కార్యక్రమానికి వియత్నాం ప్రభుత్వ ఆహ్వానంపై హాజరై వచ్చాను. అక్కడి అనుభవాలు, చరిత్ర, ప్రజల చైతన్యం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి థులామ్ ను మన భారతీయ సంప్రదాయం ప్రకారం సత్కరించే అవకాశం కలిగింది. వలసల నుండి విజయవంతమైన ప్రజా పాలన దిశగా.. వియత్నాం చరిత్ర అనేది వలస పాలనలపై తిరుగుబాటు, స్వతంత్ర ఉద్యమాల విజయం, ప్రజా కేంద్రిత పాలన వికాసాన్ని చూపిస్తుంది. ఫ్రెంచ్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత కొరియా, అమెరికాలతో మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన యుద్ధాలను ఎదుర్కొంది. అమెరికాతో యుద్ధంలో 30 లక్షల మంది చనిపోయారు. 20 లక్షల మంది గాయపడ్డారు. మూడు లక్షల మంది కనిపించకుండా పోయారు. అధునాతన యుద్ధ సామాగ్రి వున్న అమెరికాతో తలపడి 59 వేల మంది అమెరికన్ సైనికులను హతమార్చింది. ఇది వారి పోరాట శక్తికి నిదర్శనం. హోచిమిన్ సిటీలోనికు కు చి జిల్లాలో, సుమారు 250 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భూగర్భ సొరంగాలు మానవ శక్తి ఎంత దృఢంగా ఉండగలదో చూపిస్తున్నాయి. ఇవి గెరిల్లా యుద్ధ కేంద్రాలుగా, ఆయుధ నిల్వలుగా, ఆసుపత్రులుగా, వంట గదులుగా, పొలిటికల్ మీటింగ్ రూం లాగా యుద్ధ కాలంలో ఉపయోగించేవారు. 1940లో మొదట ఫ్రెంచ్ వలస పాలనకు ప్రతిఘటనగా తవ్విన టన్నెళ్లు, అమెరికాతో యుద్ధంలో మరింతగా పెంచి ఉపయోగించారు. యుద్ధాలే కాదు, రసాయనాల పీడ కూడా యుద్ధంలో అమెరికా 'ఏజెంట్ ఆరంజ్' లాంటి రసాయనాలు వాడి వియత్నాంను గెలవాలనుకుంది. అయినా వియత్నాం వీరులు వాటిని ఎదుర్కొన్నారు. వీటి వల్ల 30 లక్షల మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. క్యాన్సర్, జనన లోపాలు, శారీరక వైకల్యాలు యుద్ధం ముగిసిన తర్వాత పుట్టిన తరాలపై కూడా ప్రభావం చూపించాయి. 1986లో ప్రారంభించిన "డోయ్ మోయ్" ఆర్థిక సంస్కరణల ద్వారా, వియత్నాం కేంద్ర ప్రణాళిక విధానాల నుంచి మార్కెట్ ఆధారిత విధానాల వైపు సాగింది. అయితే, ప్రజల అవసరాలే కేంద్రబిందువుగా కొనసాగాయి. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కొత్త పుంతలు తొక్కి విజయవంతం కాగలిగింది. 1975 యుద్ధం తర్వాత వియత్నాం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 నాటికి 70 శాతం ప్రజలు పేదరికంలో జీవించేవారు. అటువంటి పరిస్థితిలో 1986లో 'డోరు మోరు' పేరుతో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక సంస్కరణలు ప్రారంభించింది. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులకు అవకాశాలు ఇచ్చినప్పటికీ ప్రజల ప్రయోజనాలే కేంద్రంగా ఉంటున్నాయి. 1990 తర్వాత వియత్నాం జిడిపి ఏటా 6 శాతానికి పైగా పెరుగుతూనే ఉంది. 2024లో వియత్నాం జిడిపి 476.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది 2023లోని 5.05 శాతం వృద్ధితో పోలిస్తే 7.09 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఎగుమతులు 14.3 శాతం పెరిగి 405.53 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ముఖ్య కారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 9.4 శాతం పెరిగి 25.35 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసింది. ఇదంతా కమ్యూనిస్టు పాలనలో వియత్నాం సాధించిన అభివృద్ధి. వియత్నాంలో సైన్యానికి, యువతకు ప్రాధ్యాన్యత ఇస్తున్నట్లు కనబడింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉత్తర, దక్షిణ వియత్నాంల ఏకీకరణ యాభయ్యవ వార్షికోత్సవంలో ఆర్మీ మేజర్ జనరల్ చాన్ నాక్ థు, యువత తరఫున ఒక యువతి మాట్లాడారు. వియత్నాం విజయం సైనిక పరమైనదేగాక, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా విజయవంతమైన ప్రయోగం. ప్రజల చిత్తశుద్ధి, నాయకత్వ నిబద్ధత, గణనీయమైన యువత పాత్ర, భాగస్వామ్య పాలన వంటి అంశాలు, భారత్ వంటి దేశాలు నేర్చుకోవాల్సిన అంశాలు. పారదర్శకతతో కూడిన కమ్యూనిజం ప్రజల మద్దతుతో ఎలా విజయవంతం అవుతుందనడానికి వియత్నాం ఉదాహరణ. అంతిమంగా చెప్పాల్సిందేమంటే విజయం అనేది సాధన కాదు, అది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే. ఈ ఉత్సవాలకు స్పెయిన్ నుండి వచ్చిన మహిళా ప్రతినిధి నా పక్కనే కూర్చుని వున్నపుడు 'ఇక్కడ ప్రతిపక్షం లేకుండా ప్రజల అసంతృప్తి వంటివి ఎలా ఉండవా?' అన్న చర్చ వచ్చింది. దానికి ఆమె తానే సమాధానమిస్తూ, 'ప్రజలను పాలనలో భాగస్వాములుగా చేసి వారికి అవసరమైనవి సమకూర్చగలిగితే వారిలో అసంతృప్తికి చోటుండదు. బహుళ పార్టీ వ్యవస్థతో వాళ్లకు పనీ లేదు' అని పేర్కొన్నారు. ఇది వియత్నాం విజయ రహస్యానికి అద్భుతమైన వ్యాఖ్యానం.

# బ్రిటిషర్లకి విప్లవ బాణం అల్లూరి




విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధి గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరా స్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరు లతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకు న్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశాడు. సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4.. హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి – 23 ఘడియల 30 విఘడియలు. (సాయంకాల 4 గంటలకు) మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు ,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీ పేట మొదలైన ప్రాంతాలు ఈ సమయంలో చూసాడు. వత్సవాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతి ష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరి అబ్బయ్యశాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నాడు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పాడు. చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాల పట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంత కాలం తపస్సు చేశాడు.

1916 ఏప్రిల్ 26 న ఉత్తర భారతదేశ యాత్రకు బయలుదేరాడు. బెంగాలులో సురేంద్రనాథ బెనర్జీ వద్ద అతిథిగా కొన్నాళ్ళు ఉన్నాడు. తరువాత లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయ్యాడు. కాశీలో కొంతకాలం ఉండి సంస్కృత భాషను అధ్యయనం చేశాడు. ఈ యాత్రలో ఇంకా బరోడా, ఉజ్జయిని, అమృత్ సర్, హరిద్వార్, బదరీనాథ్, బ్రహ్మకపాలం మొదలైన ప్రదేశాలు చూసాడు. బ్రహ్మ కపాలంలో సన్యాసదీక్ష స్వీకరించి, యోగిగా తిరిగి వచ్చాడు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు కూడా అభ్యసించాడు. గృహవైద్య గ్రంథము, అశ్వ శాస్త్రము, గజ శాస్త్రము, మంత్ర పుష్పమాల, రసాయన ప్రక్రియలు వంటి విషయాల గ్రంథాలను స్వయంగా వ్రాసుకొని భద్రపరచు కొన్నాడు. అనేక యుద్ధ విద్యల్లోను, ఆయుర్వేద వైద్య విద్యలోను ప్రావీణ్యుడవటం చేత త్వరలోనే రాజు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. మన్యం ప్రజల కష్టాలను నివారించడానికి ప్రయత్నించేవాడు. ముహూర్తాలు పెట్టడం, రక్షరేకులు కట్టడం, మూలికా వైద్యం, చిట్కా వైద్యం, రామాయణ భారత భాగవత కథలు వినిపించడం చేసేవాడు. భక్తి చూపేవారు. 1918 ప్రాంతంలో కొంగసింగిలో ఒక మోదుగ చెట్టు క్రింద మండల దీక్ష నిర్వహించాడు. ఇతనికి అతీంద్రియ శక్తులున్నాయని ప్రజలు భావించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసింది. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు. రక్షిత అటవీప్రాంతం పేరుతో పోడు కొరకు చెట్లను కొట్టడాన్ని నిషేధించింది ప్రభుత్వం. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసింది. అటవీ ఉత్పత్తుల సేకరణలో కూడా అడ్డంకులు సృష్టించింది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కో వడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మైనాడు. చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణ రాజు (అగ్గిరాజు), గోకిరి ఎర్రేసు, బొంకుల మోదిగాడు వంటి సాహస వీరులు 150 మంది దాకా ఆయన అజమాయిషీలో తయార య్యారట. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. ఆగష్టు 22న మన్యం విప్లవం ఆరంభమైంది. చింతపల్లి, కృష్ణదేవుపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, తదితర పోలీస్ స్టేషన్ లను ముట్టడించి ఆయుధాలను తీసుకెళ్లారు.

ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. తల్లికి కూడా రాజు మరణ వార్తను తెలియజేయలేదు. మే 8 న రాజు దేహాన్ని ఫొటో తీయించిన తరువాత దహనం చేసారు. అతని చితా భస్మాన్ని సమీపంలో ఉన్న వరాహ నదిలో కలిపారు. ఆ విధంగా కేవలం 27 ఏళ్ళ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమరవీరు డయ్యాడు. రామరాజు చనిపోయే ముందు రూథర్ ఫర్డ్ తో సాగిన సంభాషణ ఆయన వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది... నీలాంటి వీరుడు మా దేశంలో పుట్టి ఉంటే అని రూథర్‌ఫర్డ్ అన్న సందర్భంలో...."రూథర్‌ఫర్డ్.. పొరపాటున కూడా అలా ఊహించవద్దు. ఇది నా మాతృభూమి. ఇక్కడి మట్టి పవిత్రం, నీరు పవిత్రం, గాలి పవిత్రం. నదులు, కొండలు సమస్తం పవిత్రం. ఈ జన్మకే కాదు.. వేయి జన్మలకైనా ఈ పుణ్యభూమిలోనే పుడతాను. నా ప్రజల సముచ్ఛ రణకే పాటుపడతాను". స్వరాజ్యం ఒకరిస్తే పుచ్చుకునే బిచ్చం కాదు. పోరాడి గెలుచుకునే హక్కు. రక్తమాంసాలు దారబోసి రక్షించుకోవాల్సిన వరం. నేను కోరేది సంపన్నులు, మేధావులు అనుభవించే స్వరాజ్యం కాదు. అట్టడుగున ఉన్న మనిషి కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చే స్వరాజ్యం. ఎక్కడ భయానికి చావులేదో, ఎక్కడ ప్రతి మనిషి తల ఎత్తుకొని తిరగగలడో, ఎక్కడ ఒకరి కష్టాన్ని మరొకరు కొళ్లగొట్టరో, ఏది ద్వేష అసూయలకు అతీతమైన సంఘమో అలాంటి సంఘాన్ని రామరాజ్యాన్ని నేను కోరు తున్నాను. నీ దుష్ట రాజ్యం నా జాతిని సర్వనాశనం చేసింది. ఆ కన్నీటి ప్రవాహాల్లో కరిగిన ఈ గుండె కరడుకట్టింది. మీ పాలనపై పగబట్టింది. రేగిన ఈ అగ్ని జ్వాల చల్లారదు. మీ అధికారం అంతమ య్యేంతవరకు, ఆఖరి తలప్రాణి ఈ గడ్డ వదలి పారిపోయేంత వరకు ఈ నిప్పుటేరులే, ఈ రక్త వర్షాలే, ఈ జీవన మరణ పోరాటమే..ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడు ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు.. సమూహశక్తి, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం.

# విశ్వజనీయ విశ్వకవి రవీంద్రుడు

జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించేవారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు. రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు.



అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు. రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్వాజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమణ 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.

# పాకిస్తాన్ అక్రమ చొరబాటు దారులను గుర్తించాలి






**తాహసిల్దార్,ఎస్ఐ,లకు మెమోరండాన్ని అందించిన బిజెపి నాయకులు..**

**నిజాంపేట,మే06(సూర్యరేఖ)** పహల్గాం దాడి అనంతరం భారత దేశంలో ఉన్న ఇతర దేశీయులు పాకిస్తాన్,బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు నిజాంపేట మండలంలో ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వారికి ఆశ్రయం ఇచ్చిన వారిని ఇద్దరి పైన తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ ఏ.శ్రీనివాస్,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేష్,లకు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు పహల్గామలో హిందువులపై పాకిస్తాన్ బంగ్లాదేశ్ ఉగ్రవాదులు చేసిన దాడి బాధాకరమన్నారు.ఈ దాడిలో చనిపోయిన భారతీయులకు ఆత్మ శాంతి చేకూరాలంటే తీవ్రవాదులను ఇండియాలో లేకుండా చూడడమే భారతీయ జనతా పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, ఉపాధ్యక్షులు సిద్ధరామ్ రెడ్డి,భూత్ అధ్యక్షులు పోచయ్య మహేష్ సందీప్గౌడ్,సంతోష్ గౌడ్ అక్కల నవీన్ కుమార్,రామచంద్రం,పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోమరంపేటలో ఉచిత వైద్య శిబిరం



**కామారెడ్డి,మే06(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్అలీ సూచన మేరకు మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ నౌసిలాల్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్,ల ఆధ్వర్యంలో అన్ని తండాలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొని విజయవంతగా నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ఉచిత బీపీ షుగర్,ఈసిజీ పరీక్షలు చేశారు. మోకాళ్ళనొప్పులకు నడుము నొప్పులు,దగ్గు, దమ్ము జ్వరం నడుము నొప్పి ఆయాసం తలనొప్పిఆకలి లేకపోవడం సర్ది దురద బలానికి మందులు చిన్నపిల్లలకి రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు అందజేశారు. ఇంకా ఎవరికైనా ఏమైనా రక్త పరీక్షలు ఎక్స్రేలు స్కానింగ్ లు బలానికి మందుల మోకాళ్ళకు నడుముకి ఎంఆర్ఐ స్కానింగ్ లు,ఆపరేషన్ లు అవసరం ఉన్నవారికి ఎంపిక చేసి హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని డాక్టర్ల క్యాంప్ బృందం తెలిపారు.ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నారాగౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోజాయ నాయక్ డాక్టర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు దేవయ్య ధర్మచారి,మోహన్ నాయక్ బన్సీ నాయక్ యువజన అధ్యక్షుడు రమేష్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్ చంద్రునాయక్,రవి నాయక్ నాగారాజు నర్సయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం





**నాచారంలో రూ.63 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మే06(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.నాచారం డివిజన్లో రూ.63 లక్షల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాచారం కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. నాచారం డివిజన్ స్నేహపురి కాలనీ పార్కులో రూ.13 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు, రూ.50 లక్షల వ్యయంతో నాచారం అన్నపూర్ణ కాలనీలోని బేడ బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శాంతి శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రజలకు ఇచ్చిన హామీలను కార్పొరేటర్ దశలవారీగా పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చుట కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడుతూ,అధికారులు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్లు కీర్తి ,వినీత్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం డివిజన్ బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.



**బెల్లంపల్లి,మే 06(సూర్యరేఖ)** హైదరాబాద్ రీజనల్ లేబర్ కమిషనర్ సెంటర్ ఆర్ ఎల్ సి.సికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగినది.మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగినది.ఇందులో 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభవించడం ద్వారా కార్మిక వర్గానికి అన్యాయం జరుగుతుంది.వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని అలాగే మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ,హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని,డిమాండ్ చేస్తూ సమ్మెనోటీసు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.రియాజ్ హైమద్,టిఎన్ టి యుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.కె బోస్ ప్రధాన కార్యదర్శి టి.మణిరాంసింగ్,నిమ్మకాయల ఏడుకొండలు ఎం.దామోదర్ రెడ్డి,ఎస్.రవీందర్,కె. శ్రీనివాస్,బొల్లు మల్లయ్య,ఐఎఫ్ టియు నాయకులు సీతారామయ్య,,ఏఐఎఫ్ టియు.జి.రాములు,రాష్ట్ర నాయకులు ఏ.మహేందర్,సింగరేణి గని కార్మిక సంఘం(ఎస్ జి కేఎస్.రాష్ట్ర నాయకులు సింగరేణి ఉద్యోగుల సంఘం,కామేర గట్టయ్య రాష్ట్ర కార్యదర్శి,మిట్టపల్లి కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

### అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..



**బెల్లంపల్లి,మే 06 (సూర్యరేఖ)** అక్రిడేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టను గుర్తించి అర్హులైన అందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో మంచిర్యాల కలెక్టర్ కార్యాలయ ముందు ఒక్క రోజు రిలే నిరహార దీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డీజే ఎఫ్ పట్టణ అధ్యక్షుడు సంబోధి శ్రీనివాస్ సభ్యులు మోజీస్ హరికృష్ణ శ్రీనివాస్ సలీం తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏవో



**నిజాంపేట,మే06(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట,నార్లాపూర్ గ్రామలలోని వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సందర్శించారు.రైతులకు ఆకస్మిక వర్షం సూచన ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండాటాపర్లను ఉపయోగించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అదే విధంగా వరి కొనుగోలును వేగవంతం చేయాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక,సొసైటీ సీఈఓ గోపాల్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ ను సన్మానించిన తపస్..



**చేగుంట,మే06 (సూర్యరేఖ)** పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా 12వ స్థానంలో నిలిచిన సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ ని మంగళవారం తపస్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, చేగుంట,నార్సింగ్ మండలల అధ్యక్షులు రావుల వెంకటేష్,స్వామి,తపస్ జిల్లా బాధ్యులు నందు, సుమతి,రేఖ,మంజులత సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి తెలంగాణ సంపత్ సన్మానం





**ఉప్పల్,మే06 (సూర్యరేఖ)** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బి.అక్షయ (540) ఎస్.సౌమ్య (493), బి.ప్రవీణ్ (485),ఎం.పూజిత (482),సాయి (481) విద్యార్థులను పూర్వ విద్యార్థి,బీజేవైఎం రాష్ట్ర నాయకుడు తెలంగాణ సంపత్ ఘనంగా సత్కరించి అభినందించారు. తెలంగాణ సంపత్ మాట్లాడుతూ... తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నానని నేను చదువుకునే రోజుల్లో అరకొర సౌకర్యాలు ఉండేవని,పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి చిలుకనగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని, విద్యార్థులకు చదువు పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి సునీల్ నాయక్ నవీన్ యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ అఖండ దీపారాధన మహెూత్సవాలు




**మెహిదీపట్నం,మే 06(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని సాహుకారి కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ లోని శ్రీ పంచముఖ బ్రహ్మ దేవాలయము యందు విశ్వకర్మ సేవా సంఘం కార్వాన్ ఆద్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ అఖండ దీపారాధన పల్లకి సేవ మహెూత్సవాలు విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు సి.నరహరిచారి అద్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ నవమి మంగళవారం ఘనంగా ప్రారంభమైనాయి. ఉదయము 8 గంల నుండి 9.30నిల వరకు కలశపూజ, గణేశపూజ అంకుర్పాణం ధ్వజారోహణం 10.30నిలకు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అష్టోత్తర శతనామావళి సహిత హృదయపుష్పాంజలి 11.30నిల నుండి మ.2.గంల వరకు కళ్యాణం,ప్రసాద వితరణం అన్నదానం సా.6గంలకు ఊరేగింపు భక్తుల కోలాహలం మధ్యలో ఘనంగా జరిగాయి.భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి దివ్యాగ్రహానికి పాత్రులై ధన్యజీవులయ్యారు.ఈ కార్యక్రమములో హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామని రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భాస్కర్,సలహాదారులు ఆర్.ప్రేమచారి కోశాధికారి ఆర్,రమేష్ చారి అనంత చారి వినయ్ కుమార్ తధితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు.


## గంటలో అల్లకల్లోలం..వరుణుడి ప్రకోపంతో వణికిపోయిన జనం






### సహాయక చర్యల్లో దేవర వంశీ బృందం

**మెహిదీపట్నం,మే06(సూర్యరేఖ)** కార్వాన్,నాంపల్లి నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాలలో శనివారం ఉదయం భానుడి ప్రతాపంతో అల్లాడిన జనం సాయంత్రం వరుణుడి ప్రకోపంతో వణికిపోయారు.కేవలం గంట వ్యవధిలోనే అల్లకల్లోలంగా మార్చేసిన వాతావరణంతో జనజీవనం స్తంభించిపోయింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో చీకటిని తలపించేలా దట్టంగా అలముకున్న మబ్బులు నిముషాల వ్యవధిలోనే భారీ వర్షంగా మారాయి. ఓవైపు వర్ష తీవ్రత అంతకంతకు పెరుగుతుండగా,కాసేటికే గాలి బీభత్సం సృష్టించింది.చిన్న పెద్ద వ్యాపారులు గాలి భీభత్సంతో వస్తువులు బట్టలు,భారీ హెూర్డియింగ్లు ఎగిరిపోయాయి. దీంతో యజమానులకు ఆర్థికంగా నష్టం వాటిల్లింది. పదుల సంఖ్యలో భారీ వృక్షాలు నేలకు ఒరగడంతో కరెంటు స్తంభాలు విరిగి కరెంటు సరాఫరా నిలచి పోయింది.విద్యుత్తు సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొని భయంకరమైన పరిస్థితి నెలకొంది.రోడ్లన్నీ జలమయం కాగా వీధుల్లో వరద నీరు పరుగులు తీసింది. రహదారితోపాటు బస్తీల ప్రాంత మార్గాల్లోనూ వాహన రాకపోకలు కాసేపు ఆగిపోయాయి. చాలాచోట్ల విద్యుత్తు స్తంభాలు చెట్లు రహదారులతోపాటు ఇళ్లపైనా వాహనాల పైన కూలాయి.విషయం తెలుసుకున్న తెలుసుకున్న బిజెపి సెంట్రల్ జోన్ గుడిమల్కాపూర్ డివిజన్ అద్యక్షులు దేవర వంశీ నాయకులు,కార్యకర్తలతో సహాయ చర్యలు చేపట్టి, అధికారులకు పిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు పునరుద్ధరణ నిమిత్తం రంగంలోకి దిగారు.



### "సూర్యరేఖ" దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు..



**నిజాంపేట,మే06(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందగోకుల్ వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించేది ఏప్పుడు.? అని"సూర్యరేఖ" దినపత్రికలో వచ్చిన కథనానికి మంగళవారం నిజాంపేట మండల రెవెన్యూ అధికారులు స్పందించారు.ఈ మేరకు తాహసిల్దార్ ఏ.శ్రీనివాస్,ఐకేపి సెంటర్ ను సందర్శించి అక్కడి సూపర్వైజర్ తో మాట్లాడి హమాలీలను ఏర్పాటు చేసి గనుసంచులను లారీలను ఏర్పాటు చేసి కాంటాలను ప్రారంభించామని తెలిపారు.సూపర్వైజర్ కు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి,ఏపీఎం రాములు,సిసి స్వరూప,మంగమ్మ అందె స్వామి,తదితరులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్ బాబు కుటుంబానికి ఆర్థిక సహాయం..

**కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.డి రఫిక్**



**ఉప్పల్,మే06(సూర్యరేఖ)** రామంతపూర్ రాజేంద్రనగర్ కాలనీలో ఆటో డ్రైవర్ బాబు అమ్మ ఎర్రి కాంతమ్మ స్వర్గస్తులయ్యారు. విషయం కాలనీ పెద్దలు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన రఫీక్ వారి కుటుంబానికి పగడ సానుభూతి తెలియజేస్తూ అంతక్రియలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రుద్రాల నరసింహ మహమ్మద్ షకీల్, కొమ్ము టోని,చెరుకు శ్రీనివాస్,గడ్డం నరసింహ, మొహమ్మద్ నయీమ్,గగన్,తదితరులు, పాల్గొన్నారు.

### కుమారుడి వివాహానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ఆహ్వానించిన కాంగ్రెస్ నేత బోరంపేట కృష్ణ ముదిరాజ్



**ఉప్పల్,మే06(సూర్యరేఖ)** ఈ నెల 8వ తేదీ గురువారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో జరిగే తన కుమారుడు బోరంపేట విశ్వతేజ్ వివాహానికి హాజరుకావాలని మంగళవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్ కలిసి శుభలేఖ అందజేసి వివాహానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గడ్డం రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

### రజాక్ పల్లిలో రేషన్ లబ్ధిదారులకు దొడ్డు బియ్యం పంపిణీ..



**నిజాంపేట,మే06(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు దొడ్డు బియ్యం సరఫరా చేయడంతో గ్రామస్తుల ఆవేదన గురవుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పి ఒక నెల మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేశారని ఆరోపించారు.అన్ని గ్రామాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే మా గ్రామానికి దొడ్డు బియ్యం పంపించడమేంటని గ్రామస్తుడు వొజ్జ నాగరాజు ప్రశ్నిస్తున్నారు.

# బాలనగర్ సీతాఫలం రకానికి భౌగోళిక గుర్తింపు







**రిజిస్ట్రేషన్ కు క్షేత్రస్థాయి అధ్యయన బృందం పర్యటన..**

**మహబూబ్ నగర్,మే 06(సూర్యరేఖ)** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బాలనగర్ సీతాఫలం పండ్ల రకానికి భౌగోళిక గుర్తింపుకై అధ్యయనం కోసం క్షేత్రస్థాయిలో నిపుణులతో కూడిన బృందం పర్యటన చేసింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య,రిజల్యూట్ ఫర్ ఐపి హెడ్ సుభాజిత్ సాహ,మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ మనోహర్ రెడ్డి పోమాల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు పప్పు నరేందర్ రెడ్డి,లతో కూడిన బృందం పర్యటన చేపట్టింది.మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని పోమల్ కొల్లూరు కేశరావులపల్లి, కొత్తపల్లి గ్రామాల పరిధిలోని పంట పొలాల గట్లపై ఉన్న బాలానగర్ సీతాఫలాలు ప్రత్యేకించి పరిశీలించారు.అనంతరం వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని కొత్తపల్లి,కల్మన్ కాల్వ గ్రామాలను ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతాల్లో సహజంగా పెరిగే బాలనగర్ సీతాఫలం రకాలను పరిశీలించి లక్షణాలను తెలుసుకున్నారు.అలాగే పోమల్ గ్రామంలోని ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంటుపై అధ్యయనం చేశారు. చెన్నైలోని జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీలో అప్లికేషన్ చేసేందుకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని ఇప్పటికే సేకరించామని అత్యంత త్వరలో అప్లై చేస్తామని ప్రధాన పరిశోధకులు డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. ప్రజలు సమాజం,ప్రాంతాన్ని కలుపుతూ బౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు ఈ బాలనగర్ సీతాఫలం రకం ప్రధాన ఉదాహరణగా చెప్పుకోవచ్చని సుభాజిత్సాహ అన్నారు.దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి జిఐ ట్యాగ్ పొందిన మొట్టమొదటి సీతఫలంగా బాలనగర్ కాబోతుందని నాబార్డ్ ఏజీఎం పి.మనోహర్ రెడ్డి తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అదనపు ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయని ఆయన తెలిపారు.జిఐ గుర్తింపుతో ప్రాసింగ్ కు అవకాశాలు మెరుగుపడతాయని నరేందర్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో పోమల్ రైతు ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్ పప్పు నరేందర్ రెడ్డి గజేంద్రగౌడ్ చంద్రకాంత్ రెడ్డి,రాంరెడ్డి,రాములు ఆంజనేయులు రాములు,శైలేంద్ర కుమార్,రమేష్, వెంకటేష్ గౌడ్,రైతులు పాల్గొన్నారు.

# కీ.శే.మేడి వెంకటయ్య జ్ఞాపకార్థంగా సాయి భోజన్





**గర్భిణులకు,బాలింతలకు,డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం..**

**బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ..**

**బెల్లంపల్లి,మే06(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కీర్తిశేషులు మేడి వెంకటయ్య జ్ఞాపకార్థంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నిత్య దాతలు మేడి పున్నం చెంద్రు,పుష్పలీల ఇచ్చిన ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి,లు తెలిపారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు రోగులు,అన్నార్తులు,ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి,దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి,లు పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య,త్రవిద్య త్రయాక్షర్ సూచించారు.ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ సభ్యులు రాజేశ్వరి జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి,డాక్టర్ పేరం రమేష్,కాడపాక మహేందర్,కోదాడ మల్లేష్, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## పాకిస్తాన్,బంగ్లాదేశ్ వారిని వారి దేశాలకు తరిమేయాలి



**రామయంపేట,మే06 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కాశ్మీర్ సరిహద్దులో ఉన్న పహల్గంలో జరిగిన మారణకాండ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న రోహింగ్యాలు,బంగ్లాదేశ్, పాకిస్థాన్ వారిని వారి దేశాలకు పంపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేపీ నాయకులు మండల తహశీల్దార్ రజనీకుమారికి,రెండవ ఎస్సై మల్లికార్జున్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న రోహింగ్యాలను పంపించే స్తున్నారని,వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.తక్షణమే వారి దేశాలకు వారిని పంపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,పట్టణ బిజెపి నాయకులు వెలుముల సిద్ధరాములు, శంకర్ గౌడ్,శ్రీనివాస్,చింతల శేఖర్, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసి నూతన కమిషనర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మే 06(సూర్యరేఖ)** జీహెచ్ఎంసి నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్ వి కర్ణన్ ను మంగళవారం జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గంధం నాగేశ్వర్ రావు,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 12 ఏండ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను.. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఎమోషన్



**రాజేంద్రనగర్,మే06(సూర్యరేఖ)** ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే.15 ఏండ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది.ఈ సందర్భంగా పి.సబితా ఇంద్రారెడ్డి స్పందించారు.12 ఏండ్లుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను.ఈ కేసులో అపవాదు మోస్తూ వచ్చాను.నాపై వచ్చిన అపవాదులకు ఎంతో బాధపడ్డాను.ఎన్ని అపవాదులు వచ్చినా నా నియోజకవర్గ ప్రజలు అండగా నిలిచారు.న్యాయం తప్పకుండా జరుగుతుందని ఈ తీర్పు ద్వారా రుజువైంది.ఏ తప్పు చేయకపోయినా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది.న్యాయ వ్యస్థను నమ్మాను..నాకు న్యాయం జరిగింది.ఈ రోజు న్యాయ వ్యస్థపై సంపూర్ణమైన నమ్మకం కలిగిందని ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.న్యాయవవస్థకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సబిత ప్రకటించారు.


## వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన డిఇఓ రాధాకిషన్..



**రామాయంపేట,మే06 (సూర్యరేఖ)** రామాయంపేట మండలంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని డిఇఓ రాధాకిషన్ మంగళవారం సందర్శించారు.విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది.ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులు,ప్రధాన ఉపాధ్యాయులను కోరడం జరిగింది.తల్లిదండ్రులు సహకరించి విద్యార్థిని విద్యార్థులను శిక్షణ శిబిరానికి ప్రతిరోజు 8 గంటల నుంచి 11 గంటల వరకు పంపించాలని కోరారు వారికి శిక్షణ శిబిరంలో యోగ, డ్రాయింగ్,పాటలు నేర్పించడం ఆటపాటలు ఆడించడం,కథలు చెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్నామని,కావున తల్లిదండ్రులు ప్రతిరోజు పంపించి విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని విద్యార్థి, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.ఈ శిక్షణా శిబిరం 15 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు.ఈ శిక్షణ శిబిరం చాలా బాగా నిర్వహిస్తున్నారని డీఈఓ రాధా కిషన్ సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమా,ప్రధానోపాధ్యాయులు నాగమణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,పిటిఐలు మల్లేశం,కవిత, యోగా మాస్టర్ మద్దెల భరత్, డ్రాయింగ్ టీచర్ యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# జియాగూడ 2 బిహేచ్ కే ఇండ్లను స్థానిక దళితులకు కేటాయించండి




## కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మిత్ర కృష్ణ

**మెహిదీపట్నం,మే06(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడ డివిజన్ లో నిర్మించి అర్హులకు కేటాయించిన అనంతరం మిగిలిన 2 బిహేచ్ కే ఇండ్లను దళితులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సెల్ చెర్మన్ మిత్ర కృష్ణ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురిని శాలువాలతో పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు జియాగూడలో మిగిలిన 2 బిహేచ్ కే ఇండ్లను స్థానిక దళితులకు కేటాయించాలని వారు కోరారు.ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతు 2 బిహేచ్ కే ఇండ్ల ప్రారంభోత్సవ సమయంలో స్థానిక దళితులకు హామీ ఇవ్వటం జరిగిందని దళితులకు 2 బిహేచ్ కే ఇండ్లను ఇచ్చి న్యాయం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుల అభిషేక్ మిత్ర, ఉమేష్ మహేస్కర్ తధితరులు పాల్గొన్నారు.

# నార్మ్ ఏ-ఐడియా అండ్ ఇంపాక్ట్ హబ్ మధ్య అవగాహన ఒప్పందం




**రాజేంద్రనగర్,ఏప్రిల్06(సూర్యరేఖ)** నార్మ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ అయిన ఏ-ఐడియా,హైదరాబాద్‌లో ఉన్న ఇంపాక్ట్ హబ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం మంగళవారం కుదిరింది.ఈ ఒప్పందం ఆవిష్కరణలను వేగవంతం చేయడం,ప్రారంభ దశ,వ్యవసాయ వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడం,వివిధ వ్యవసాయ-పర్యావరణ వ్యవస్థలలో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి సారించే వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం జరిగిందని తెలిపారు.ఈ ఒప్పందంపై ఏ-ఐడియా వైస్ ప్రెసిడెంట్,నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్,హైదరాబాద్‌లోని ఇంపాక్ట్ హబ్ సహ వ్యవస్థాపకుడు,సీఈఓ డాక్టర్ రె.నాట్ ఎన్.సల్లగుండాల సంతకం చేశారు.ఈ అవగాహన ఒప్పందం సామర్థ్య నిర్మాణం ప్రభావవంతమైన వ్యవసాయ పరిష్కారాల కూడా నొక్కి చెబుతుంద ని, ఈ భాగస్వామ్యం మరింత స్థిరమైన,సమ్మిళిత భవిష్యత్తుకు దోహదపడే మెరుగైన వ్యాపారాల అభివృద్ధిని ప్రారంభించడానికి ప్రయత్నిస్తుంద న్నారు.ఈ అవగాహన ఒప్పందం వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన ఆవిష్కరణ వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందని ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.ఈ అవగాహన ఒప్పందం వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన,ఆవిష్కరణ వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందని భావిసు _న్నారు. ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుంది. ఇంపాక్ట్ హబ్, హైదరాబాద్ అనేది సానుకూల సామాజిక,పర్యావరణ మార్పులను పెంపొందించడానికి అంకితమైన డైనమిక్ ఆవిష్కరణ,వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థ,ఇది స్టార్టప్‌లు వారి సామాజిక ప్రభావాన్ని ముమ్మరం చేయడంలో సహాయపడటానికి రూపొందించిన లీనమయ్యే కార్యక్రమాలను అందిస్తుంది.70 దేశాలకు పైగా విస్తరించి ఉన్న గ్లోబల్ ఇంపాక్ట్ హబ్ నెట్‌వర్క్‌లో భాగంగా ఇది స్థిరత్వం ప్రభావం ఆధారిత వెంచర్‌లకు కట్టుబడి ఉన్న వ్యవస్థాపకులు స్టార్టప్‌లు,సంస్థలకు సహకార స్థలంగా పనిచేస్తుంది.

# అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు

**శివంపేట,మే06(సూర్య రేఖ)** శివంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి.కొంతనపల్లి గ్రామంలో గల వనం రెస్టారెంట్ లో జన్మదిన వేడుకలు జరిగాయి.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం అనేది చాలా ఉత్తమమని,దానిని నిరంతరం కొనసాగిస్తూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకొని ఇంత మంది అభిమానుల అభిమానాన్ని సంపాదించుకున్న వెంకటరామ్ రెడ్డికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల పరిధిలోని కొంతాన్ పల్లి శివారులో వనం రిసార్ట్ లో వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు.అదేవిధంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వెంకటరామ్ రెడ్డి సేవ కార్యక్రమాలు అభినందనీయమని, ప్రజా సేవతోనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,నాయకులు లక్ష్మీకాంతం,మాధవరెడ్డి,కమల పూల్ సింగ్,నరసింహారెడ్డి,నరేందర్ రెడ్డి,సుధీర్ రెడ్డి,రవి నాయక్,సివిఆర్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కు పేదలకు వరం..

### సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి..

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి



**చేగుంట,మే06 (సూర్యరేఖ)** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం చేగుంట పట్టణ పరిధిలో మాసాయిపేట మండలం పోతాన్ శెట్టిపల్లి నివాసి అయిన దొంతి రాణి,భర్త స్వామికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల అనుసరం రూ.60 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం జరుగుతుందన్నారు.సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులైన పేదలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ నెల్లూరు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలి..

### మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్



**చేగుంట,మే06(సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మెదక్ జిల్లాలో 21 మండలాల్లో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామని,ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకూ ఉంటుందని తెలిపారు.6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి క్యాంపులో 100 మంది విద్యార్థుల వరకు అవకాశం ఉంటుందని,విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి కంప్యూటర్, యోగ,కుట్లు అల్లికలు ఆటలపై శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్,రావుల వెంకటేష్,స్వామి, నందు సుమతి మంజులత,రేఖ,సంధ్య ఇన్స్ట్రక్టర్స్ కరణం శ్రీదేవి గీత రేణుక వినోద తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండల బిజెపి అధ్యక్షుడు నియామకం..



**చేగుంట,మే06(సూర్యరేఖ)** చేగుంట మండల బిజెపి అధ్యక్షుడిగా గొల్లపల్లికి చెందిన దొంతిరెడ్డి ఎల్లారెడ్డినీ నియమిస్తూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరీశంకర్ ఆదేశాలు జారీ చేశారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివిన ఎల్లారెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడిగా,జిల్లా కార్యదర్శిగా,గొల్లపల్లి సర్పంచ్ గా,గతంలో పని చేశారు.నాపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ఎంపీ రఘునందన్ రావు,జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్,లకు ఎల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి..

**నిజాంపేట,మే06(సూర్యరేఖ)** చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం వెంకటాపూర్ (కె) తాండ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ మేరకు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గత వారం రోజుల క్రితం తండాలో జరిగిన గొడవలో పంచాయతీ పెద్దమనుషులు 50 వేల జరిమానా విధించారు. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపం చెందిన భారతి పురుగుల మందు సేవించడంతో కుటుంబ సభ్యులు గమనించి హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మంగళవారం భారతి మృతి చెందింది. మృగరాలకు భర్త దేవుజ,కుమారుడు ఉన్నారు పోలీసులు కేసు నమోదుచేసుకునే దర్యాప్తు చేస్తున్నారు.




## మైలార్ దేవ్ పల్లి డివిజన్ 2 అధ్యక్షులుగా సూరెడ్డి వినయ్ రెడ్డి ఎన్నిక..



**రాజేంద్రనగర్,ఏప్రిల్06(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ బలోపేతమే ప్రధాన ఎజెండాగా పని చేస్తానని మైలార్ దేవ్ పల్లి డివిజన్ 2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. తనకు పార్టీలో ఏ బాధ్యత అప్పగించినా శిరసా వహిస్తానని వివరించారు. బీజేపీ పేదల పార్టీ అని,నిరంతరం వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నదన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో 2016లో బీజేపీలో కార్యకర్తగా చేరి, క్రమ శిక్షణ గల కార్యకర్తగా పలు పదవులు చేప ట్టానన్నారు. ఏబీవీపీలో కీలకంగా వ్యవహరించాలని రెండు పర్యాయాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేవైఎం అధ్యక్షునిగా పనిచేశానని తెలిపారు. ఆయనను మైలార్ దేవ్ పల్లి డివిజన్ 2 అధ్యక్షునిగా నియమించడంతో జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,తోకల శ్రీనివాస్ రెడ్డిఎన్. మల్లారెడ్డి, వై. శ్రీధర్, జే. రవి,మల్లేష్ యాదవ్,కొమరయ్య,లకు ధన్యవాదాలు తెలిపారు.

## త్వరితగతిన ధాన్యం తరలించాలి

**కొనుగోలు కేంద్రాల పరిశీలనలో డీఆర్ఓ ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు**



**చేగుంట,మే06(సూర్య రేఖ)** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు. చేగుంట మండలంలోని ఫ్యాక్స్,ఐకెపి కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు పరిశీలించారు. ధాన్యాన్ని,రీజిస్టర్లు పరిశీలించి,నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని,ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్ధ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్ సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తీర్చండి..




**శివంపేట,మే06(సూర్య రేఖ)** శివంపేట మండల కేంద్రంలోని ఒకటో వార్డులో మంచినీటి సమస్య గత 5 నెలల నుండి తీవ్రంగా ఉన్నా కూడా స్థానికంగా ఉండే అధికారులు,నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదని మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం కావున మంచినీటి కొరత చాలా ఉన్నందున వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించాలని మహిళలు వారి గోడును విన్నవించుకున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**శివంపేట,మే06(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన పూలగారి వెంకటేశ ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో చూయించుకున్నారు. బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 60 వేల చెక్కును స్థానిక శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో ప్రభుత్వం ద్వారా రూ. 60 వేలు మంజూరు చేయించారు. బాధితులకు ఆపదలో ఆదుకున్న స్థానిక శాసనసభ్యుడిని బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ లాయక్,ఎంపీటీసీ లక్ష్మీ కుమార్,నీరుడి బాబు ముత్యాలు,జెసిబి సత్యనారాయణ రాహుల్,గంగం నరేందర్,కుమ్మరి కృష్ణ హరి శ్రీకాంత్ రెడ్డి,దశరథ,మేస్త్రీ వెంకటేష్ రాములు,మెతుకు వెంకటేశ రాము ఉప్పరి శ్రీనివాస్ మెతుకు విట్టల్,బొడ్డు సుధాకర్,కుమార్,శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ అకాడమీ చేత ఉచిత లకంప్యూటర్ కోర్సులు

### కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్



**హైదరాబాద్,మే06(సూర్య రేఖ)** చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎంసిఏ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి ఎంసిఏ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన వారికి ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు. అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ సీవీ నర్సింహులు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. ఉచిత స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన ఈశ్వర్,లావణ్యలు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల,ఎంసీఏ విభాగధిపతి బి. ఇందిరా మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయన్నారు. జీఎన్ఆర్ ప్రసాద్ ప్రజా సంబంధాల అధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చున్నారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ ఉచిత స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు తొడుపునూరి రాజుకు సన్మానం..



**చేగుంట,మే06(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఏరియా మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు చేగుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కోశాధికారి,తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ తొడుపునూరి రాజు ఇటీవల మెదక్ లో జరిగిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జనరల్ బాడీ మీటింగ్ ఎన్నికలలో ముచ్చటగా మూడవసారి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టులు పాల్గొన్నారు.

## ఓఎంసీ కేసు తీర్పును ఆహ్వానించిన బీఆర్ఎస్ నాయకులు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్06(సూర్యరేఖ)** ఓఎంసి కేసులో కడిగిన ముత్యంలా నిర్దోషిగా సిబిఐ కోర్టు తీర్పును బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ యావత్తు హర్షం వ్యక్తం చేస్తుందని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ కురుమ అన్నారు. ఈ మేరకు మంగళవారం మాజీ కౌన్సిలర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ... ఓఎంసీ కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేట్ లీడర్ ముఖిద్ చందా, డి. రమేష్ ముదిరాజ్,సోమ శ్రీనివాస్ గుప్తా,రాము యాదవ్,రాజేష్ యాదవ్ లక్ష్మీ చిరంజీవి,ఆప్కోరాజు సరిత,మహేష్,శ్రీకాంత్ రెడ్డి,జగదీష్,అశోక్ కుమార్ సునీల్,భాస్కర్,వెంకటరమణ,ఉప్పల్ శ్రీను కార్తీక్,బొంబాయి రవి,రాజ్ కుమార్,అరుణ రెడ్డి సింహాద్రి,సన్నీ,శివ,రిషి,బీఆర్ఎస్ నాయకులు సబిత ఇంద్రారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్1అధ్యక్షునిగా పాండు యాదవ్

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఏప్రిల్06(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి శక్తివంఛన లేకుండా శ్రమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ 1 అధ్యక్షునిగా గోదా పాండు యాదవ్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి పాండు యాదవ్ను అభినందించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేయాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడికె జనార్ధన్,రావుల భాస్కర్ సంతూ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,బబ్లు బొమ్మరాజు నరసింహ వీ. లక్ష్మి మధుసూదన్ రెడ్డి,గోపాల్ నాయక్, ప్రభుదాస్ రమేష్ మదర్ మహమ్మద్ కురుమూర్తి శంకర్ రెడ్డి రామారావు సుభాష్ శివ,సంజయ్ సదానంద్ లోకేష్,విశాల్,రమేష్,శరం ఉమాకాంత్ సతీష్ శంకర్ మల్లికార్జున్ నర్సింగ్ యాదగిరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వాఖ్యలు ఆక్షేపనీయం





**జగిత్యాల, :** ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి గా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని డీటీఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏ. నరేందర్ లు పేర్కొన్నారు. మంగళవారం రాంరెడ్డి, నరేందర్ లు జగిత్యాల లో మాట్లాడుతూ ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదున్నారు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని చెబుతూ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్య మంత్రి గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్‌జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండిరగ్‌లో ఉంచడం, 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందించి రిటైర్డ్ అయినప్పటికీ పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నాయని, ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచించడం తగధన్నారు.ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవేనని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలన్నారు. పాలకులు అడ్వర్‌టైస్‌మెంట్లు, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరికదన్నారు. ఉద్యోగులను బెధిరించి ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఉద్యోగులు న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ప్రజల సంక్షేమానికి, హక్కులకై డిటిఎఫ్ పక్షాన నిలబడతామని రాంరెడ్డి, నరేందర్ లు స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్..



**హైదరాబాద్ :** సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్తత పరిస్థితులు, ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేయడానికి రెడీ అవుతున్న సమయంలో.. దేశ ప్రజలందరిలో యుద్ధ సన్నద్ధత ఉండేలా చూసేందుకు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఈ సివిల్ మాక్ డ్రిల్ ఏర్పాట్లపై కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ మంగళవారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (జులు) ప్రధాన కార్యదర్శులతో కీలకమైన సమావేశాన్ని నిర్వహించారు.హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఓఊం) అన్ని రాష్ట్రాలు మరియు జులు మే 7న సమన్వయంతో కూడిన సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసి చేసిదం?. భారతదేశంలోని 244 జిల్లాల్లో ఈ డ్రిల్స్ జరుగుతాయి. వీటిలో చాలా వరకు యుద్ధ సమయ పరిస్థితులతో సహా వివిధ ముప్పులకు గురయ్యే పరిస్థితుల్లో ఎలా బయట పడాలో ప్రాక్టీస్ చేస్తారు. శత్రు దాడులు లేదా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధతను అంచనా వేయడం, మెరుగుపరచడం ఈ సివిల్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం. ఈ మాక్ డ్రిల్ యుద్ధం లాంటి పరిస్థితిని కృత్రిమంగా సృష్టిస్తుంది. సైరన్‌ల మోత, స్థానిక అత్యవసర సేవలు, సమన్వయంతో స్పందించడం వంటివి ఉంటాయి. రతికూల వాతావరణంలో తలెత్తే ఆకస్మిక పరిస్థితులకు దేశాన్ని మరియు దాని పరిపాలనా చట్రాన్ని సిద్ధం చేయడమే ఈ సివిల్ మాక్ డ్రిల్ ఆలోచన. ఈ తరహా మాక్ డ్రిల్ దేశంలో నిర్వహించడం చాలా కాలం తర్వాత ఇదే మొదటి సారి. 1971లో చివరి సారిగా నిర్వహించారు. 1999 కార్గిల్ యుద్ధం సమయంలో కూడా అలాంటి జాతీయ స్థాయి పౌర రక్షణ డ్రిల్స్ నిర్వహించలేదు. ఈ మాక్ డ్రిల్స్ లో ప్రజాసహకారం ముఅకయం. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు, ఆరోగ్య విభాగాలు, స్థానిక పోలీసులు మరియు జిల్లా పరిపాలనలు అన్నీ ఈ కసరత్తులో పాల్గొంటాయి. బీజేపీ కార్యకర్తలందరూ పాలు పంచుకోవాలని బీజేపీ పిలుపునిచ్చింది.

మే 7న సివిల్ ?క్ డ్రిల్ జరుగుతుంది. ఎయిర్ సైరన్స్ ఉంటాయని పౌరులను భయపడవద్దని కోరుతున్నారు. గ్రామ స్థాయి వరకు ఈ కసరత్తు చేరేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరాల్లో సంపూర్ణంగా విద్యుత్ నిలిచిపోతుందని ఇదంతా ప్రాక్టీస్ లో భాగమని చెబుతున్నారు. ఈ సమావేశంలో దాడులకు అవకాశం ఉన్న జిల్లాలను మూడు కేటగిరీలుగా విభజించారు. ప్రధాని నివాసం, త్రివిధ దళాల హెడ్ క్వార్టర్స్ ఉండడంతో కేటగిరి 1లో దేశ రాజధాని ఢిల్లీ, తారాపూర్ అణు కేంద్రం ఉన్నాయి. కేటగిరి 2లో తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్‌లు ఉన్నాయి.రేపు మొత్తం 259 చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కశ్మీర్, గుజరాత్, హిర్యాణా, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక చోట్ల డ్రిల్స్‌కు ఏర్పాట్లు చేశారు.మెట్రోలు, రక్షణ సంస్థలు, కీలక ప్రాజెక్టుల రక్షణ పైన రేపు మాక్ డ్రిల్ జరగనుంది. ఈ మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. 54 ఏండ్ల తర్వాత దేశంలో సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహణ కొత్తదేమీ కాదు. అదే సంవత్సరం 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసమని భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం జరిగింది. ఆ సమయంలో పౌరుల భద్రత కోసమని అప్పటి ప్రభుత్వం యుద్ధానికి ముందు సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌ను నిర్వహించింది. ఇప్పుడు 54 ఏండ్ల తర్వాత మళ్లీ ప్రభుత్వం మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నది.

# వికటించిన వైద్యం... వాట్సప్ తో ఆపరేషన్

# నర్సులతో ఆపరేషన్ చేయించిన వైద్యుడు



**హైదరాబాద్ :** ఏడేళ్ల నిరీక్షణ.. ఎన్నో మొక్కులు.. మరెన్నో ఆశలు.. చివరకు ఆమె కడుపు పండింది. కవలల రూపంలో ఆనందం తలుపు తట్టింది. తొమ్మిది నెలలు కాదు.. తన బిడ్డలను జీవితాంతం కడుపులో పెట్టుకుని పదిలంగా చూసుకోవాలని ఎన్నో కలలు కన్నది. కానీ.. ఆ ఆశలు ఐదు నెలలకే అడియాసలయ్యాయి. తానొకటి తలిస్తే దైవం మరొకటి తలించిందన్నట్టుగా.. విధి ఆమెకు తీరని కడుపుకోతను మిగిల్చింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన ఘటన.. ఆ తల్లిదండ్రులకే కాదు.. విన్న ప్రతి ఒక్కరి గుండె తరక్కుపోయేలా చేస్తోంది.ఎలిమినేడు గ్రామానికి చెందిన బట్టి కీర్తి.. ఏడేళ్లుగా అమ్మతనం కోసం పరితపించింది. తన నిరీక్షణ ఫలించి తన కడుపు పండింది. కడుపులో ఇద్దరు చిన్నారులు పెరుగుతున్నారని తెలిసిన క్షణం ఆమె ఆనందానికి అంతే లేదు. ఎదురుచూడగా ఎదురు చూడగా వచ్చిన గర్భం కావటంతో.. ఖర్చయినా ఫర్వాలేదని ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఐదు నెలలుగా ఆమె చికిత్స పొందుతోంది. కడుపులో కవలలున్నారని గుర్తించిన డాక్టర్.. కీర్తికి కొన్ని కుట్లు వేసి పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించింది. డాక్టర్ చెప్పినట్టుగానే.. కీర్తి కూడా చాలా జాగ్రత్తలు పాటించింది. ఆమె బిడ్డల్ని నవమాసాలు మోసింది. కడుపులో కవల పిల్లలు ఉన్నారని.. వారిని రెండు చేతుల్తో ఎత్తుకునే క్షణాల కోసం ఎదురు చూస్తూ ఉంది. కాన్పు కోసం ఎప్పుడూ తాను చూపించుకునే ఆస్పత్రికే వెళ్లింది. నొప్పులు వస్తూండటంతో అడ్మిట్ అయింది. అయితే డాక్టర్ లేదు. ఆ డాక్టర్ కు వచ్చే ఉద్దేశం కూడా లేదు. అలాంటప్పుడు వేరే ఆస్పత్రికి అయినా రిఫర్ చేయాలిలేదా..అందుబాటులో ఉన్న నిపుణుడైన వైద్యుడిని అయినా వచ్చేలా చేయాలి. కానీ ఆ డాక్టర్ కక్కుర్తి పడ్డారు. వాట్సాప్ లో ఆపరేషన్ చేశారు. ఇది వికటిచింది. ఫలితంగా ఆ తల్లి గర్భంలో ఉన్న కవలలు భూమి మీదకు రాకుండానే కన్నుమూశారు. ఈ ఘోరం హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నంలో జరిగింది.విజయలక్ష్మి ఆస్పత్రి ఉంది. అందులో అన్ని విభాగాలకూ వైద్యం చేసే డాక్టర్ ఉన్నారు. ఆయన జనరల్ ఫిజిషియన్ అయినప్పటికీ అన్నీ వైద్యాలూ చేస్తున్నారు. తన ఆస్పత్రిలో కాన్పులకూ ఏర్పాట్లు చేశారు. కన్సల్టెంట్ డాక్టర్లు ఉన్నారని బోర్డులు పెట్టుకున్నారు కానీ ఎవరు వస్తారో.. ఎవరు రారో రోగులకు తెలియదు. కాస్త దగ్గరగా ఉంటుందని ఆ ఆస్పత్రిలోనే వైద్యం చేయించుకున్న ఓ గర్భిణి మహిళ.. కాన్పు కోసం అక్కడే చేరడం పెను విషాదానికి దారి తీసింది. కడుపులో కవల పిల్లలు ఉండటంతో హఠాత్తుగా ఆమెకు నొప్పులు వచ్చాయి.అప్పటికే కాన్పు సమయం దగ్గర పడుతూండటం, నొప్పులు పెరగడంతో కుటచుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తీసుకు వచ్చారు. అక్కడి నర్సులు డాక్టర్ కు సమాచారం ఇచ్చారు. ఉన్న పళంగా అయితే తాను రాలేనని కానీ తాను చెప్పినట్లుగా చేయాలని నర్సులకు చెప్పారు. నర్సులు ఆమెను ఆపరేషన్ ధియేటర్ కు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ చెప్పినట్లుగా పొట్టకోసి ఆపరేషన్ చేశారు. అయితే వైద్యం అంటే.. అదీ ఆపరేషన్ అంటే.. వాట్సా ప్ లో చేయడం సాధ్యం కాదు. చిన్న తప్పు జరిగినా ప్రాణాలు పోతాయి. అదే జరిగింది. తప్పు జరిగిపోయింది. ఆ కవలలు ఇద్దరూ చనిపోయారు.ఈ తల్లి తన బిడ్డల్ని కోల్పోవడంతో తీవ్రంగా ఆవేదన చెందింది. చివరికి ఈ విషయం బయటకు వచ్చింది. దీంతో కలకలం రేగింది. డీఎంహెచ్‌వో ఆస్పత్రిలో విచారణ చేశారు. చివరికి నిజంగానే ఆ డాక్టర్ వాట్సాప్ వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాడని నర్సులకు కొంతఎట్రైనింగ్ ఇచ్చి వాట్సాప్ లో ఆపరేషన్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తేలింది. దాంతో ఆ ఆస్పత్రిని సీజ్ చేశారు. డాక్టర్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## 0తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కొత్త రాగం తీసుకున్నకవిత

**పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకున్న కవిత**

**మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయి**

**పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కవిత కొత్త రాగం తీసుకున్నదని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది . మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది. . స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది . కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం బి ఆర్ ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది బి ఆర్ ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉందికొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ నీ నమ్మే పరిస్థితిలో లేరు సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉందిస్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు బి ఆర్ ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుందికవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయన్నారు.

## 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పు

**గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు**

**హైదరాబాద్ :** 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఎ1గా బివి శ్రీనివాసరెడ్డి, ఎ2గా గాలి జనార్ధన్‌రెడ్డిలను, ఎ3గా విడి రాజగోపాల్‌ను, ఎ4గా ఒఎంసి కంపెనీని, ఎ7గా మెఫజ్ అలీఖాన్‌ను దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి సహా మిగితా వారికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 2022లోనే ఎ6గా ఉన్న శ్రీలక్ష్మిని ఈ కేసులో నుంచి హైకోర్టు డిశ్చార్జి చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో ఎ9గా ఉన్న సబితా ఇంద్రరెడ్డిని నిర్ధోషిగా తేల్చింది. 2004-2009 మధ్య గనుల మంత్రిగా సబిత పని చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఎ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. ఎ8 విశ్రాంత ఐఎఎస్ కృపానందంను కూడా నిర్ధోషిగా కోర్టు తేల్చింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మి, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.

## వక్ఫ్ చట్టం రద్దుకై ముస్లిం సోదరులు భారీ ర్యాలీ

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**

**జగిత్యాల :** వక్ఫ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. వాక్ఫ సవరణ చట్టానికి వ్యతిరేకిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సెక్యులరిస్టు, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని,ప్లకార్డులతో, నల్ల బ్యాడ్జీలు ధరించి వక్ఫ సవరణ చట్టాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆనంతరం భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు.ఈ మేరకు క్లాక్ టవర్ నుండి కలెక్టరేట్ దాకా ర్యాలీ వెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఆనంతరం పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ వాక్ఫ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ముస్లింల హక్కులను హరిస్తున్నారని,ముస్లింలు వారి అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న వక్ఫ భూములను, ఆస్తులను చట్టం రూపంలో ప్రభుత్వం దోచుకోవటానికి తెరతీసిందని అన్నారు. ముస్లింలకు ఇబ్బంది కలిగించే విషయముగాను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఇవ్వబడినటువంటి మత స్వేచ్ఛని మత కార్యకలాపాల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరికాదని అన్నారు. లౌకిక దేశమైన భారత దేశము అన్ని మతాలకు సోదర భావాన్ని కల్పించే అత్యున్నత దేశమని ఈ దేశంలో హిందూ ముస్లింలు భాయ్ భాయ్ గా ఉంటున్న తరుణంలో ఇలాంటి సున్నితమైన అంశాల పట్లచట్టాలను తీసుకుని వచ్చి ముస్లిం సమాజంలో భయాందోళనలు రేకెత్తించే విధంగా ఉన్న ఈ చట్టాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నామని ముస్లిం సోదరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బారి,సీరాజ్ ఉద్దీన్ మన్సూర్,నేహాల్,మీర్ ఖాజీమ్ అలీ,కమల్,మన్సూర్, మేరాజ్,ఆదిల్,ముబాశీర్,హాబీబ్, రియాజ్ ,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ పూర్ణిమ మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

**జగిత్యాల :** ప్రపంచ మానవాళికి చరిత్రలో గొప్ప ఆధ్యాత్మిక గురువు గౌతమ బుద్ధుని జన్మదినం వైశాఖ పౌర్ణమి బుద్ధ పూర్ణిమ ఉత్సవాలు ఈనెల 12వ తేదీన మెట్పల్లి పట్టణ కేంద్రంలో నవయాన్ బుద్ధిష్టు సొసైటీ మెట్పల్లి ,బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న సందర్భంగా బుద్ధ పూర్ణిమ కరపత్రాలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ డి ఓ ఆఫీస్ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భగవాన్ బుద్ధ పూర్ణిమ జయంతి మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అంబేద్కర్ సంఘాల నాయకులు బిసి ,ఎస్టీ సంఘాల నాయకులు మేధావులు దళిత బహుజన ఉద్యమకారులు కళాకారులు ,వివిధ సంఘాల మేధావులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దయ్య రఘువీర్ నవయాన్ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షుడు, ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్, దూడ తిరుపతి మహారాజ్, విష్ణు ,టి.మహేష్,డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## బంగారు బీమా అంటే ఏమిటి?

బంగారం అంటే అందరికి ప్రేమే. మహిళలు బంగారంపై ఎంతో మక్కువ చూపిస్తుంటారు. అయితే ప్రతి ఇంట్లో బంగారం ఉంటుంది. కానీ దొంగతనానికి గురి కావడమే.. లేక పోగొట్టుకుంటామోనో భయం కూడా ఉంటుంది. అందుకు పసిడి విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటారు. గత నెలలో బంగారం ధర 10 గ్రాములకు లక్ష రూపాయలకు చేరుకుని రికార్డు సృష్టించింది. దీని మెరుగైన రాబడి కారణంగా ఇది పెట్టుబడికి మంచి ఎంపికగా భావిస్తారు. ఇక భారతదేశంలో ఇది పెట్టుబడి సాధనం మాత్రమే కాదు, ప్రజల మనోభావాలు కూడా దానితో ముడిపడి ఉన్నాయి. బంగారం ధర భారీగా పెరిగినప్పటికీ, పండుగలు లేదా వివాహాల సందర్భంగా ప్రజలు బంగారంలో పెట్టుబడి పెడతారు. ఎందుకంటే ఈ సమయంలో బంగారం కొనడం శుభప్రదంగా భావిస్తారు. మనం బంగారం కొంటాము, కానీ దాని భద్రత గురించి ఎప్పుడూ ఆందోళన ఉంటుంది. మీరు బంగారం దొంగతనం అవుతుందనే భయం ఉంటే బంగారు బీమా మంచి ఎంపిక అవుతుంది. నేడు మనం ప్రతి విలాసవంతమైన వస్తువుకు బీమా చేస్తున్నట్లే, బంగారానికి కూడా బీమా చేయవచ్చు. ఈ బీమాను బంగారు కంపెనీ లేదా ఇతర బీమా కంపెనీలు అందిస్తాయి. బంగారు బీమా తీసుకోవడం ద్వారా, బంగారం దొంగిలించబడుతుందని లేదా పోతుందని మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీరు కొనుగోలు చేస్తున్న ఆభరణాల వ్యాపారి నుండి కూడా బీమా గురించి సమాచారాన్ని పొందవచ్చు. అయితే, దీని కోసం మీరు ప్రత్యేక ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. దీనితో పాటు, మీరు వేరే కంపెనీ నుండి బీమా తీసుకున్నప్పటికీ మీరు ప్రీమియం మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. మీరు బంగారు బీమా తీసుకుంటుంటే, అవసరమైనప్పుడు దాన్ని క్లెయిమ్ చేయగలిగితేనే అది ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తుంచుకోండి. దీన్ని క్లెయిమ్ చేస్తున్నప్పుడు మీ నుండి కొన్ని ముఖ్యమైన పత్రాలు అడగబడవచ్చు. వీటిలో బంగారు ఆభరణాల సరైన బిల్లును కలిగి ఉండటం చాలా ముఖ్యం. అందుకే మీరు బంగారం కొన్నప్పుడల్లా సరైన బిల్లుపై మాత్రమే కొనండి. దీనితో పాటు మీరు ఆభరణాల ఫోటోను రుజువుగా చూపించవచ్చు. ధృవీకరణ తర్వాత మాత్రమే మీరు క్లెయిమ్ మొత్తాన్ని పొందవచ్చు.




## నాలుగో స్థానానికి తగ్గిన హ్యుండాయ్

భారత ఆటోమొబైల్ రంగంలో చాలా కాలం రెండో అతిపెద్ద సంస్థగా కొనసాగిన హ్యుందారు మోటార్ ఇండియా అనుహ్యంగా తన మార్కెట్ వాటాను కోల్పోయింది. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమోటివ్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) గణంకాల ప్రకారం.. హ్యుందారు మోటార్స్‌ను అధిగమించి మహీంద్రా అండ్ మహీంద్రా రెండో స్థానంలోకి వచ్చింది. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ మార్కెట్ వాటా 40 శాతం దిగువకు పడిపోయింది. టాటా మోటార్స్ మాత్రం యథాతథంగా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దేశీయంగా 3.49 లక్షల పాసింజర్ వాహనాలు విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 3.44 లక్షల వాహన విక్రయాలతో పోలిస్తే 1.55 శాతం పెరుగుదల ఉంది. కాగా.. మారుతీ సుజుకీ గడిచిన ఏప్రిల్‌లో 1,38,021 యూనిట్లను విక్రయించి 39.44 శాతం మార్కెట్ వాటాకు పరిమితమయ్యింది. గతేడాది ఇదే నెలలో 40.39 మార్కెట్ వాటాను కలిగి ఉంది. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) వేగంగా రెండో స్థానంలోకి వచ్చింది. ఈ సంస్థ ఏప్రిల్‌లో 48,405 వాహనాలు విక్రయించి 13.83 శాతం మార్కెట్ వాటాను సాధించి.. రెండో స్థానంలో నిలిచింది. ఇంతకాలం రెండో స్థానంలో ఉన్న హ్యుందారు ఏప్రిల్‌లో 43,642 యూనిట్ల అమ్మకాలతో 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానానికి పరిమి తమైంది.




# భారతీయ బిలియనీర్‌కు 5 ఏళ్ల జైలు శిక్ష



దుబాయ్‌లో విలాసవంతమైన జీవితం గడుపుతున్న భారత బిలియనీర్ బల్విందర్ సింగ్ సాహ్నికి మనీలాండరింగ్ కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. తన రోల్స్ రాయిస్ కారు నంబర్ ప్లేట్‌ను రూ.60 కోట్లకు కొనుగోలు చేసిన సాహ్ని.. అతని కొడుకుతో సహా 32 మందికి కోర్టు శిక్ష విధించింది. ఇది మాత్రమే కాదు, దుబాయ్ కోర్టు అతనికి దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించింది. దీని అర్థం అతని జైలు శిక్ష పూర్తయినప్పుడు సాహ్ని దుబాయ్ వదిలి వెళ్ళవలసి ఉంటుంది. సాహ్ని గత ఏడాది ఫిబ్రవరిలో ఒక మోసం కేసులో అరెస్టయ్యాడు. సహానీపై యుఎఇ బ్యాంకు నుండి 10 కోట్ల దిర్హామ్‌ల రుణం తీసుకొని దుర్వినియోగం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ అభియోగాలను విచారించిన తర్వాత దుబాయ్ కోర్టు అతనికి 5 లక్షల దిర్హామ్‌ల (సుమారు రూ. 1.14 కోట్లు) జరిమానా కూడా విధించింది. దీనితో పాటు, 15 కోట్ల దిర్హామ్‌లను (సుమారు రూ. 344 కోట్లు) జప్తు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. సాహ్ని పెద్ద కొడుకు కూడా మోసం, మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి శిక్ష అనుభవించాడు. సాహ్నిని దుబాయ్‌లో అబూ సబా అని కూడా పిలుస్తారు. భారత సంతతికి చెందిన ఈ బిలియనీర్ దుబాయ్‌లోని =+ూ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని. అతని వ్యాపారం ఖూజు, అమెరికా, భారతదేశంతో సహా అనేక దేశాలలో విస్తరించి ఉంది. సహాని 1972లో కువైట్‌లో జన్మించారు. వాహనాల విడిభాగాలను అమ్మడం ద్వారా తన వ్యాపారాన్ని ప్రారంభించారు. అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద వ్యాపారాన్ని ప్రారంభించారు. ఒక అంచనా ప్రకారం, సాహ్నికి దాదాపు వి2 బిలియన్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. 2016లో సహానీ నంబర్ ప్లేట్‌ను కొనుగోలు చేయడంతో అతని పేరు వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తన రోల్స్ రాయిస్ కారుకు డీ5 నంబర్ ప్లేట్‌ను 3.3 కోట్ల దిర్హామ్‌లకు (సుమారు రూ. 60 కోట్లు) కొన్నాడు. ఈ ధర కారు ధర కంటే చాలా రెట్లు ఎక్కువ. తన దగ్గర దుబాయ్, అబుదాబి నంబర్లతో 5 కార్లు ఉన్నాయని, వాటన్నిటి ధర కారు ధర కంటే ఎక్కువ అని ఆయన స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇది మాత్రమే కాదు, అతని దగ్గర చెడు దృష్టి నుండి తప్పించుకోవడానికి ఒక నల్లటి బుగట్టి కారు కూడా కొన్నాడు. 2006 సంవత్సరంలో తన కారు నంబర్ ప్లేట్‌లో రెండు అంకెలు ఉన్నందున తనకు లైసెన్స్ రాలేదని అతను ఇంత ఖరీదైన నంబర్ ప్లేట్ కొనడానికి కారణమని చెప్పాడు. అందుకే అతను ఇప్పుడు సింగిల్ డిజిట్ నంబర్ ప్లేట్‌ను ఏర్పాటు చేసుకున్నాడు.

# మహీంద్రా లాభంలో 13.5 వృద్ధి

దేశీయ వాహన తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా మార్చి 31వ తేదీతో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.3,541,85 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,124.94 కోట్లతో పోల్చితే లాభం 13.34 శాతం పెరిగింది. ఆటో, వ్యవసాయ పరికరాల రంగాలు ప్రదర్శించిన అద్భుత పురోగతి ఇందుకు కారణం. కాగా ఇదే కాలంలో కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.35,373.34 కోట్ల నుంచి రూ.42,585.67 కోట్లకు చేరింది. ఆటో విభాగంలో అమ్మకాలు 18 శాతం పెరిగి 2.53 లక్షల యూనిట్లకు చేరాయని ఆటోమోటివ్, వ్యవసాయ పరికరాల విభాగం సీఈఓ రాజేష్ జెజూరికర్ తెలిపారు. ఆదాయంలో ఎస్‌యూవీ అమ్మకాల వాటా 3.10 శాతం, ఎల్‌సీవీల వాటా 4.80 శాతం పెరిగినట్టు చెప్పారు. ట్రాక్టర్ల విభాగంలో జీవితకాల గరిష్ఠ స్థాయిలో 41.2 శాతంమార్కెట్ వాటా సాధించామన్నారు. మొత్తం త్రైమాసిక వ్యయాలు రూ.39,113.61 కోట్లుగా నమోదయ్యాయని తెలిపారు. త్రైమాసికంలో మొత్తం 2,53,028 వాహనాలు విక్రయించినట్టు చెప్పారు. ఇదిలా ఉండగా మార్చి 31వ తేదీతో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,58,749.75 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.14,073.17 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించినట్టు గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అమర్‌జ్యోతి బారువా చెప్పారు. కాగా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఒక్కో షేరుపై రూ.25.30 తుది డివిడెండును ప్రకటించింది. కార్ల తయారీకి కొత్త ప్లాంట్: ప్రయాణికుల వాహనాల తయారీ కోసం కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు కంపెనీ ప్రకటించింది. 2028 మార్చి నాటికి ఈ ప్లాంట్ పని ప్రారంభిస్తుందని జెజూరికర్ తెలిపారు. అది పూర్తిగా భవిష్యత్ దృక్పథంతో, అధునాతన టెక్నాలజీలతో నిర్మించే అతి పెద్ద ప్లాంట్ అని ఆయన చెప్పారు. ప్రస్తుతానికి ఆ ప్లాంట్‌ను ప్రయాణికుల వాహనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని వాహనాల తయారీకి కూడా అవకాశాలు కల్పించే అంశం పరిశీలించవచ్చునని ఆయన తెలిపారు. ఏ ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నది ఇంకా నిర్ణయించలేదని, ఇందు కోసం వివిధ రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్న పెట్టుబడి సబ్సిడీలు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామని ఆయన వెల్లడించారు. అయితే ఇందుకు అవసరం అయిన నిధులను మాత్రం పెట్టుబడి వ్యయాల్లో కేటాయించామని ఆయన తెలిపారు.

# ప్లేఆఫ్ రేసు నుంచి సన్‌రైజర్స్ అవుట్!

# స్పోర్ట్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చివరి దశకు చేరుతున్నది. ఇప్పటికీ ఏయే జట్లు ప్లేఆఫ్‌కు చేరుతాయన్న క్లారిటీ లేదు. ప్రస్తుతం ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు ప్లేఆఫ్ అవకాశాలున్నాయి. ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ జట్లు ప్లేఆఫ్ నుంచి నిష్క్రమించాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌తో హైదరాబాద్ జట్టు సైతం ప్లేఆఫ్ రేసు నుంచి తప్పుకుంది. సోమవారం సన్‌రైజర్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ వర్షార్పణమైంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి ప్లేఆఫ్ రేసులో నిలువాలని ఎస్ఆర్‌హెచ్ భావించింది. ఈ క్రమంలో నాలుగు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాల్సి ఉండగా.. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన తక్కువ స్కోర్‌కే పరిమితం చేసింది. ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం ప్రారంభమైంది. దాంతో మ్యాచ్ ఫలితం తేలకుండానే రద్దయ్యింది. అంపైర్లు రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. దాంతో సన్‌రైజర్స్ జట్టు నిరాశ తప్పలేదు. మరో వైపు ఢిల్లీ జట్టుకు ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నాయి. మిగతా మ్యాచుల్లో రాణిస్తే ఢిల్లీ.. రెండోస్థానాకి చేరుకునే అవకాశం ఉంది. సోమవారం మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో విఫలమైనా.. వర్షం ఆ జట్టును ఆదుకుంది. ఫలితంగా కీలకమైన ఒక పాయింట్ లభించింది. దాంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఢిల్లీ విజయంతో లక్నో సూపర్ జెయింట్స్‌కు కష్టాలు పెరిగాయి. ఆ జట్టు మిగతా మూడు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ఒక్క మ్యాచ్‌లో ఓడినా ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో 10 పాయింట్లు ఉన్నారు. మిగతా మూడు మ్యాచుల్లో విజయం సాధిస్తేనే ప్లేఆఫ్ రేసులో నిలిచే అవకాశం ఉంటుంది. ఢిల్లీ క్యాపిటల్ జట్టుకు ఇంకా మూడు మ్యాచులు మిగిలి ఉన్నాయి. పంజాబ్ కింగ్స్‌తో సొంత మైదానంలో ఆడుతుంది. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్‌తో మ్యాచులున్నాయి. ఈ




మూడింట్లో విజయం సాధించడం అంత తేలిక విషయం కాదు. ఈ మూడు జట్లు పాయింట్ల పట్టికలో తొలి నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీ జట్టు 11 మ్యాచుల్లో ఆరు విజయాలు, నాలుగు పరాజయాలతో పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో ఉంది. ప్రస్తుతం జట్టు ఖాతాలో 13 పాయింట్లు ఉన్నాయి. మూడు మ్యాచుల్లో విజయం సాధిస్తే 19 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరే అవకాశం ఉంటుంది. దాంతో ప్లేఆఫ్‌కు వెళ్తుంది. మూడు మ్యాచుల్లో ఓడితే మాత్రం నిష్క్రమిస్తుంది. ముంబయి జట్టుకంటే ముందు వరుసలో ఉంటుంది. పంజాబ్‌తో సమానంగా ఉండే అవకాశాలున్నాయి. అప్పుడు ఇరుజట్లకు రన్‌రేట్ కీలకంగా మారనున్నది.

అయితే, బెంగళూరు జట్టు మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓడిపోతే.. గుజరాత్ జట్టు మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్‌లో ఓటమిపాలైనా.. టాప్-టూలో చోటు దక్కించుకోవడం ఖాయం. ఢిల్లీ తర్వాతి మ్యాచ్ పంజాబ్‌తో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో డీసీ తప్పనిసరిగా గెలవాల్సిందే. ఆ తర్వాత ముంబయి, గుజరాత్ జట్లను ఓడించాలని కోరుకుంటుంది. ప్రస్తుతం ఈ సీజన్‌లో ఈ జట్లు మెరుగ్గా రాణిస్తుండడం ఢిల్లీకి సవాల్ లాంటిదే. దాంతో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు చెరో మ్యాచ్‌లో ఓడిపోవాలని ఢిల్లీ కోరుకుంటుంది. ఢిల్లీ జట్టు రెండు మ్యాచ్‌లు గెలిచి 17 పాయింట్లతో ఉంటే.. కేకేఆర్, పంజాబ్‌తో పంజాబ్‌తో సమానంగా ఉంటుంది. ఆర్‌సీబీ, ముంబయి, గుజరాత్‌లో ఏవైనా జట్లు 18-18 పాయింట్లతో అగ్రస్థానానికి పోటీపడుతాయి. ఈ పరిస్థితుల్లో కేకేఆర్, ఢిల్లీ, పంజాబ్ జట్లు నెట్ రన్‌రేట్ ఆధారంగా నాల్గో స్థానానికి పోటీపడుతాయి. గుజరాత్ జట్టు ఇంకా నాలుగు మ్యాచులు ఆడాల్సి ఉంది. ఆ టీమ్ తప్పనిసరిగా తొలి రెండు స్థానాల్లోకి చేరే అవకాశం ఉంది. ఆర్‌సీబీతో 22 పాయింట్లతో సమంగా ఉండే అవకాశం ఉంది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ 20-20 పాయింట్లతో ఉంటే.. ముంబయి మంగళవారం గుజరాత్‌పై గెలిచి.. గుజరాత్ మిగిలిన మూడు మ్యాచుల్లో గెలిస్తే ముంబయి, గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్-2లో ఉండే అవకాశం ఉంటుంది. అయితే, ఇది ఆర్‌సీబీ మిగతా మ్యాచ్ ఫలితాలపైనే ఆధారపడి ఉంటుంది. ముంబయికి ప్లేఆఫ్ చేరుకునేందుకు 18 పాయింట్లు సరిపోతాయి. అయితే, ముంబయి జట్టు పంజాబ్, ఢిల్లీ జట్లపై గెలిస్తే ఆ రెండు జట్లలో ఏ జట్టయినా గరిష్ఠంగా 17 పాయింట్లకే పరిమితమవుతాయి. ఢిల్లీ, ముంబయితో జరిగే మ్యాచుల్లో ఓడిపోయినా గుజరాత్‌కు ప్లేఆఫ్ వెళ్లేందుకు 18 పాయింట్లు సరిపోతాయి. అయితే, ఈ సందర్భంలో జీటీ లక్నో, చెన్నైపై గెలవాల్సి ఉంటుంది. మరో వైపు ఆర్‌సీబీ, పంజాబ్, ఢిల్లీ, ముంబయి జట్లలో మూడు మాత్రమే సమానంగా లేదంటే అంతకన్నా ఎక్కువ పాయింట్లతో లీగ్ దశను దాటే అవకాశం ఉంది. ఎందుకంటే పంజాబ్, మంబయి, ఢిల్లీ జట్లు మూడు మ్యాచులు ఆడనున్నాయి. ముంబయి, గుజరాత్ రెండింటికీ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి ఒక్కొక్కటి 16 పాయింట్లు అంటే ఒక్కొక్క విజయం సరిపోతుంది. ఇతర జట్ల ఫలితాలపైనే ఆధారపడి ఉంటుంది. రన్ రేట్ ముంబయి కీలకమవుతుంది. ప్రస్తుతం ఈ లీగ్‌లో ముంబయికి ప్లస్ 1.247 రన్‌రేట్‌తో ఉన్నది.

## అమ్మో అశుతోష్.. ఢిల్లీ 'ట్రబుల్‌షూటర్' అయ్యాడిలా..!

%క్రూూ% 2025 : ఐపీఎల్ 18వ ఎడిషన్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరిస్తున్నారు కొందరు కుర్రాళ్లు. క్లిష్ట సమయంలో కీలక ఇన్నింగ్స్ ఆడుతూ జట్టును ఆదుకుంటున్నారు. అలవోకగా పెద్ద షాట్లు ఆడుతూ ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పేస్తున్నారు. వీళ్లలో అశుతోష్ శర్మ పేరు ముందు వరుసలో ఉంటుంది. అతడు క్రీజులోకి వస్తే చాలు బౌలర్లు వణికిపోతున్నారు. ఒత్తిడిలోనూ మెరుపు షాట్లతో అలరించే ఈ కుర్రాడు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ట్రబుల్ షూటర్‌గా మారాడు. అవును.. బౌలర్ల పాలిట సింహస్వప్నంగా మారిన అతడు ఎంతటి కష్ట సమయంలోనైనా జట్టును ఒడ్డున పడేస్తున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ల ధాటికి 62 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఢిల్లీకి ఆపద్భాదంవుడయ్యాడీ హిట్టర్. తన పవర్ స్ట్రోక్‌తో



అలరించిన అశుతోష్ 26 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 41 రన్స్ చేసి.. అక్షర్ పటేల్ బృందానికి పోరాడగలిగే స్కోర్ అందించాడు. ఉప్పల్ స్టేడియంలో అతడి విధ్వంసాన్ని కళ్లారా చూసిన ప్రతి ఒక్కరు ఢిల్లీ ట్రబుల్‌షూటర్ అనే పదానికి అశుతోష్ నూరుపాళ్లు న్యాయం చేస్తున్నాడని అంటున్నారు.

## ద్రవిడ్ చాలా స్ట్రిక్ట్..
## ఆరోజు మా ముగ్గురిని ఎండలో పరుగెత్తించాడు..!



భారత జట్టు మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఎంత కూల్‌గా ఉంటాడో తెలిసిందే. మైదానంలోపలా, మైదానం బయటా ప్రశాంతంగ కనిపించే అతడు క్రమశిక్షణ విషయంలో రాజీ పడడు. టీమిండియా కెప్టెన్‌గా, కోచ్‌గా ద్రవిడ్ వైఖరి అలానే ఉండేది. అంతేకాదు కెప్టెన్సీ చేపట్టడానికి ముందు కూడా ఈ వాల్ సమయపాలనలో అందరికీ ఆదర్శంగా నిలిచేవాడు. జట్టులో సీనియర్‌గా కొత్త కుర్రాళ్లకు టైమింగ్ అలవాటు చేసేవాడు. అయితే.. ఒకానొక సందర్భంలో ద్రవిడ్ తనతో పాటు రోహిత్ శర్మ, యువరాజ్ సింగ్‌లను హోటల్ బయట ఎండలో పరిగెత్తించాడని మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా వెల్లడించాడు. 'రోహిత్, యువరాజ్, నేను అప్పుడప్పుడే అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నాం. శ్రీలంక పర్యటనకు సీనియర్లు సచిన్, అనిక్ కుంబ్లే, గంగూలీ, ద్రవిడ్‌లతో కూడిన జట్టులో మా ముగ్గురికి చోటు దక్కింది. ఈ టూర్ సమయంలోనే ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. నేను, యూవీ, రోహిత్ కలిసి భోజనం చేసేవాళ్లం. అయితే.. ఒక రోజు మీల్స్ పూర్తి చేయడానికి ఎక్కువ సమయం తీసుకున్నాం. దాంతో, ఆగ్రహించిన ద్రవిడ్ మా ముగ్గురికి పనిష్మెంట్ ఇచ్చాడు. హోటల్ బయట ఉన్న ఖాళీ స్థలంలో మమ్మల్ని పరుగెత్తించాడు' అని ఓజా వివరించాడు.

### అత్యుత్తమ ప్రదర్శన 6-47

ఎడమ చేతివాటం స్పిన్నర్ అయిన ఓజా ఫస్ట్ క్లాస్‌లో అదిరిపోయే ప్రదర్శనతో 2008లో భారత జట్టుకు ఎంపికయ్యాడు. 24 టెస్టులు, 18 వన్డేలు, 6 టీ20లు ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో 113 వికెట్లు తీసిన అతడు.. 6-47తో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. 7 పర్యాయాలు ఐదేసి వికెట్లు తీసిన ఓజా.. ఒకే ఒకసారి 10 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లోనూ సత్తా చాటిన ఓజా 2009లో టైటిల్ గెలుపొందిన దక్కన్ ఛార్జర్స్ జట్టులో సభ్యుడు. ప్రస్తుతం ఈ వెటరన్ స్పిన్నర్ ఐపీఎల్‌లో కామెంటేటర్‌గా సేవలందిస్తున్నాడు.






# నాలుగేళ్ల తర్వాత ఓటీటీలోకి వస్తున్న థ్రిల్లర్ సినిమా

పుష్ప సినిమాతో తెలుగు వారికి బాగా దగ్గరైన నటుడు ఫహాద్ ఫాజిల్.. ఆయన విలన్‌గా నటించిన 'ఇరుల్' మలయాళ సినిమా ఇప్పుడు తెలుగులో విడుదల కానుంది. అపరాధి టైటిల్‌తో డైరెక్ట్‌గా ఓటీటీలోకి రానుంది. 2021లో విడుదలైన ఈ మిస్టరీ థ్రిల్లర్ చిత్రానికి నసీఫ్ యూసుఫ్ ఇజుద్దీన్ దర్శకత్వం వహించారు. ఫహద్ ఫాసిల్‌తో పాటు సౌబిన్ షాహిర్, దర్శన రాజేంద్రన్ వంటి వారు ఇందులో నటించారు. ఈ చిత్రాన్ని ఆంటో జోసెఫ్ ఫిల్మ్ కంపెనీ, ప్లాన్ జె స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే మలయాళ వర్షన్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అపరాధి పేరుతో డైరెక్ట్‌గా ఆహా తెలుగు ఓటీటీలో ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఈ విషయాన్ని ఆ సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. అపరాధి సినిమా మొత్తం ఒకే ఇంట్లో కేవలం మూడు పాత్రలతోనే చాలా సస్పెన్స్‌గా జరుగుతుంది. ప్రయోగాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ నెగెటివ్ షేడ్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో కనిపించాడు. 2021లో కొవిడ్ కారణంగా ఈ చిత్రం డైరెక్ట్‌గా నెట్‌ఫ్లిక్స్‌లో మలయాళ వర్షన్ విడుదలైంది. అప్పట్లో చాలామంది సబ్‌టైటిల్స్‌తో ఈ మూవీని చూశారు. ఈ సినిమా రన్‌టైమ్ కేవలం 91 నిమిషాలే కావడం విశేషం. ఒక ప్రేమజంట జీవితంలోకి ఓ సీరియల్ కిల్లర్ ఎంటర్ అయితే ఎలా ఉంటుందో ఈ చిత్రం చెబుతుంది. కేవలం 30 రోజుల్లోనే ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేసి ఓటీటీలో విడుదల చేశారు. ప్రేక్షకులను ప్రతి క్షణం సస్పెన్స్‌కు గురిచేసే ఈ చిత్రం సుమారు నాలుగేళ్ల తర్వాత తెలుగులో



# వారసుడిని సిద్ధం చేసిన మహేశ్

మహేశ్ బాబు తన ఇంట్లో నుంచి కొత్త హీరోని లాంచ్ చేసేందుకు సిద్ధమయ్యాడట. ఏంటి మహేశ్ కొడుకు గౌతమ్ ని అప్పుడే హీరోగా పరిచయం చేస్తున్నారా? ఇదంతా ఎప్పుడు జరిగింది? అని అనుకుంటున్నారా? ఇంతకీ సంగతి ఏంటంటే? సూపర్ స్టార్ కృష్ణ వారసుడిగా మహేశ్ బాబు హీరో అయ్యాడు. ఒక్కో సినిమా చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతకు ముందు కృష్ణ పెద్ద కొడుకు, మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. రమేశ్ బాబుకి జయకృష్ణ అని ఓ కొడుకు ఉన్నాడు. ఇప్పుడు ఆ అబ్బాయినే హీరోగా లాంచ్ చేసే ప్లాన్ లో మహేశ్ ఉన్నాడని తెలుస్తోంది. ఇందుకోసం 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని తీసుకున్నారని సమాచారం. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా హీరోగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో



# చిరు - అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మింస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# మెట్ గాలా అనగానే మొదటిసారి భయపడ్డాను



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ మొట్టమొదటిసారిగా మెట్ గాలా 2025 వేడుకలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ వేడుకలకు హాజరైన తొలి భారతీయ నటుడిగా రికార్డు సృష్టించారు. న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన ఈ వేడుకలో తొలిసారి కనిపించి ప్రపంచం దృష్టిని ఆకర్షించారు కింగ్ ఖాన్ షారుక్. ఈ సందర్భంగా వేడుకలో తన అనుభవాలను పంచుకున్నారు. తాను ఈ వేడుకకు హాజరయ్యేముందు చాలా భయపడ్డానని షారుఖ్ తెలిపాడు. ప్రముఖ డిజైనర్ సబ్యసాచి తనను ఒప్పించడంతోనే తాను మెట్ గాలాకు వచ్చానని ఆయన చెప్పారు. షారుఖ్ మాట్లాడుతూ.. ఏదైన వేడుకకి వెళ్లాలంటే నాకు చాలా సిగ్గు. అందుకే ఎక్కువ రెడ్ కార్పెట్ ఈవెంట్‌లకు హాజరు కాలేదు. ఇది నాకు మొదటిసారి. నిజానికి నేను చాలా నర్వస్‌గా ఉన్నాను, ఇప్పుడే ఇక్కడి నుంచి పారిపోవాలని ఉందని అని అన్నారు. అయితే, తన పిల్లలైన ఆర్యన్, సుహానా, అబ్రామ్ ఈ వేడుక గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారని షారుఖ్ తెలిపారు. "నా పిల్లలు మెట్ గురించి చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. బహుశా వాళ్ల కోసమే నేను ఇక్కడకు వచ్చాను. సబ్యసాచి నన్ను రమ్మని అడిగినప్పుడు వాళ్లు 'వావ్!' అన్నారు. నన్ను పిలిచారని వాళ్లు ఆశ్చర్యపోయారో, లేక నేను బాగా కనిపిస్తానని అనుకున్నారో నాకు ఇంకా అర్థం కాలేదు" అని షారుఖ్ నవ్వుతూ చెప్పారు. సబ్యసాచి మాట్లాడుతూ.. షారుఖ్ ఖాన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ వ్యక్తుల్లో ఒకరని, ఆయనకు లెజెండరీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అన్నారు. షారుఖ్‌ను బ్లాక్ డాండీగా చూపించడం తమ ఉద్దేశమని, ఆయనను ఆయనలాగే చూపించాలని తాము కోరుకున్నామని సబ్యసాచి తెలిపారు. షారుఖ్ ఖాన్ మెట్ గాలాలో ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన ఒక పొడవైన బ్లాక్ కోటు, టస్మానియన్ సూపర్‌ఫైన్ ఉన్నితో తయారు చేయబడిన చొక్కా మరియు ప్యాంటు ధరించారు. దీనికి తోడుగా ఆయన మెడలో 'కె' అనే అక్షరం ఉన్న లాకెట్టు మరియు చేతిలో పులి తల ఆకారంలో ఉన్న కర్రను పట్టుకున్నారు. షారుఖ్ మొదటిసారి మెట్ గాలాకు హాజరు కావడంతో ఆయన అభిమానులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన లుక్ మరియు ఆయన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రూ.160 కోట్ల క్లబ్‌లో మోహన్ లాల్ 'తుడరుమ్'.. ఒకేసారి రెండు బ్లాక్ బస్టర్‌లు

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'తుడరుమ్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు నుంచే హౌజ్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 160 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కేవలం ఇండియాలోనే రూ. 75 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ముఖ్యంగా మలయాళ భాషలో విడుదలైన వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. మార్చి 27న ఎంపురాన్ అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్ ఈ సినిమా తర్వాత నెల రోజులు కూడా గ్యాప్ తీసుకోకుండానే తుడరుమ్‌ని విడుదల చేశాడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రావడంతో జనాలు థియేటర్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఎల్2 ఎంపురాన్ తర్వాత తుడరుమ్ చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. 'తుడరుమ్' చిత్రానికి థరుణ్ మూర్తి దర్శకత్వం వహించగా.. ఈ సినిమాలో మోహన్‌లాల్ సరసన శోభన నటించింది. ప్రకాష్ వర్మ, బిను పప్పు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,